RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 68, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 10 - జూన్ - 2026 , వెల రూ.5/-

## దశాబ్దాల విధానానికి స్వస్తి.. అణుబాంబులను మోహరించిన భారత్!

12 అణ్వస్త్రాలను ప్రయోగానికి సిద్ధంగా ఉంచిన భారత్



సిప్రి నివేదికలో సంచలన విషయాలు

భారత్ వద్ద దాదాపు 190 అణు బాంబులు

కంటైనర్లలో సిద్ధంగా ఉంచే సాంకేతికతతోనే సాధ్యం

## హైదరాబాద్‌లో మొదలైన వాన జోరు




- రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం
- గంటకు 40 నుంచి 50కి.మీ వేగంతో ఈదురుగాలులతో వర్షాలు

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు: బొత్స సత్యనారాయణ

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం బాధాకరమన్న బొత్స



బాధితులు కోరుతున్న పరిహారం ఇవ్వాలని వ్యాఖ్య

మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్

### పశ్చిమ బెంగాల్‌లో పార్టీలో సంక్షోభం..

## తృణమూల్ కాంగ్రెస్ ఏమన్నదంటే?

మమత నాయకత్వాన్ని పొగిడినవారే, ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన

ఇది అధికారం కోసం చేస్తున్న ద్రోహమని టీఎంసీ చీఫ్ విప్ వ్యాఖ్య

తృణమూల్ కాంగ్రెస్‌లో తీవ్రమైన అంతర్గత సంక్షోభం

ఎన్డీఏకు మద్దతిస్తామంటూ 20 మంది ఎంపీల తిరుగుబాటు



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుత పరిణామాలపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) స్పందించింది. టీఎంసీ చీఫ్ విప్‌గా నియమితులైన కల్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ, గతంలో మమతా బెనర్జీ నాయకత్వాన్ని ఆకాశానికెత్తిన వారే, ఇప్పుడు పార్టీ అధికారంలో లేదనే మిగతా 2 లో



## ధాన్యం పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయం చేస్తున్నారు

- కేంద్రం మొత్తం పంట సేకరిస్తే ఆ వడ్లను ఏం చేయాలి? ఆ డబ్బు ప్రజలదే కదా?
- 2028లో అధికారంలోకి వస్తాం.. సింగరేణి ఉద్యోగులకు ఐటీ చెల్లింపులు రీయింబర్స్ చేస్తాం
- డీఎంఎఫ్ నిధుల్ని దారి మళ్లించిన భారాస, కాంగ్రెస్ ప్రభుత్వాలు
- క్రిటికల్ మినరల్ల నుంచి కోల్ గ్యాసిఫికేషన్ వరకు

# కేసీఆర్, భాజపా నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

### అసెంబ్లీకి రండి.. చర్చిద్దాం నాలుగు రోజులు చర్చపెట్టి వివరిస్తా"

- ★ 'రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు కూడా గెలిస్తేనే కేంద్రంలో మోదీ ప్రధాని అయ్యారు
- ★ లక్ష ఎల్‌ఐజీ, ఎంఐజీ గృహాలను నిర్మించేందర్నికు ప్రణాళిక సిద్ధం
- ★ మంత్రి పొంగులేటి త్వరలో పథకాన్ని ప్రకటిస్తారు
- ★ ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి స్వాధీనం చేసుకుంటున్నాం



హైదరాబాద్: "పదే పదే రాష్ట్రానికి నువ్వేం చేశావని నన్ను అడుగుతున్నారు.. పదేళ్లు సీఎంగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇప్పుడు ఫాంహౌస్‌లో ఉన్నారు. పన్నెండేళ్లుగా మోదీ ప్రధానమంత్రి. రెండేళ్లలోనే ఏం చేయలేదని నన్ను అడుగుతున్నారు కదా. అసెంబ్లీకి రండి.. చర్చిద్దాం. మిగతా 2 లో



### రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు

## సీఎం చంద్రబాబు

జూన్ 10, 11 తేదీలో దేశ రాజధానిలోనే బస

- రెండు రోజుల పర్యటన నిమిత్తం నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం
- తొలి రోజు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశానికి హాజరు

అమరావతి: సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటన నిమిత్తం దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లనున్నారు. నేడు, రేపు, ఆయన ఢిల్లీలో పలు కీలక సమావేశాల్లో పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశం, నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఉదయం 11:30 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి మిగతా 2 లో

## దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి

## రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్



అభద్రతా భావంతో రేవంత్ వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్న కిషన్ రెడ్డి

రాష్ట్ర అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులపై చర్చకు రావాలని సవాల్

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే మిగతా 2 లో

### నేడు విశాఖకు జగన్..

## స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు పరామర్శ

- విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం

- ఎనిమిది మంది కార్మికుల దుర్మరణం
- ఘటనపై ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన జగన్
- బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి



అవరావతి: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని రేకెత్తించింది. ఈ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను, అలాగే గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న మిగతా 2 లో



### 'మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి'.. క్షతగాత్రుడి మాటలతో కదిలిపోయాను

- విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం
- విశాఖలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించిన లోకేశ్
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, శాశ్వత ఉద్యోగం హామీ
- కేంద్ర మంత్రి కుమారస్వామి, రాష్ట్ర మంత్రి లోకేష్ పరామర్శ
- ప్రమాద కారణాలపై ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ

### విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదం.. ఆర్థిక సాయం వివరాలు ప్రకటించిన పవన్ కల్యాణ్

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద స్థలాన్ని పవన్ పరిశీలన
- కిమ్స్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన డిప్యూటీ సీఎం
- నిపుణుల కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు
- త్వరలో కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహిస్తానని వెల్లడి



విశాఖపట్నం: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖకు చేరుకున్న ఆయన కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిగతా 2 లో



## రాష్ట్ర కేబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తోంది

మేము 18 గంటలు కష్టపడుతుంటే.. హరీష్ రావు అబద్ధాలు చెబుతున్నారు: భట్టి విక్రమార్క

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దివాలా తీయించిందని మండిపాటు
- తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 76 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి

హైదరాబాద్: తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ నాయకులపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై మిగతా 2 లో

# పీఓకేలో రక్తపాతం.. పాక్‌పై అంతర్జాతీయ సమాజం చర్యలు తీసుకోవాలి: భారత్

ఢిల్లీ: పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని రావల్‌కోట్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘర్షణల్లో పౌరులు మరణించడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. నిరసనకారులపై పాకిస్థాన్ సాగించిన అణచివేత చర్యలకు గానూ, ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజం జవాబుదారీని చేయాలని ఆశిస్తున్నట్లు భారత్ మంగళవారం పేర్కొంది. జూన్ 7, 8 తేదీల్లో రావల్‌కోట్‌లో భద్రతా బలగాలకు, జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) మద్దతుదారులకు మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. ఈ హింసాకాండలో ఆరుగురు నిరసనకారులు, నలుగురు పోలీసులు, ఒక సామాన్య పౌరుడితో సహా 30 మంది మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు.

అసలేం జరిగింది?

సరసమైన ధరలకు గోధుమ పిండి, విద్యుత్ సరఫరా చేయాలని, రాజకీయ హక్కులు కల్పించడంతో పాటు తమ ప్రాంతంపై చూపుతున్న వివక్షను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ జేఏఏసీ అనే పౌర సమాజ కూటమి ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే నిరసనలు ఉద్రిక్తంగా మారి హింసకు దారితీశాయి. నిరసనకారులే ముందుగా కాల్పులు జరిపారని, అందుకే తాము ఆత్మరక్షణ కోసం స్పందించాల్సి వచ్చిందని పాకిస్థాన్ అధికారులు చెబుతున్నారు. అయితే, భద్రతా బలగాలే తమపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి ఊచకోతకు పాల్పడ్డాయని జేఏఏసీ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియాలో మృతుల సంఖ్య 150 నుంచి 200 వరకు ఉండవచ్చని వదంతులు వ్యాపిస్తున్నప్పటికీ, ప్రభుత్వం కమ్యూనికేషన్ వ్యవస్థలపై ఆంక్షలు విధించడంతో వాస్తవాలను ధృవీకరించడం కష్టంగా మారింది. ఈ ఘటనపై బ్రిటన్‌లోని ప్రవాస కశ్మీరీలు పాకిస్థాన్ కాన్సులేట్ వద్ద నిరసనలు చేపట్టారు. ప్రస్తుతం పీఓకేలో బంద్ కొనసాగుతుండగా, ముజఫరాబాద్, భీంబర్, మీర్‌పూర్ వంటి ప్రాంతాల్లో పరిస్థితులు ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నాయి.

# నేడు విశాఖకు జగన్.. స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు పరామర్శ

అమరావతి: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని రేకెత్తించింది. ఈ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను, అలాగే గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించేందుకు వైసీపీ అధినేత జగన్ నేడు విశాఖలో పర్యటించనున్నారు. ఈ ప్రమాదంపై జగన్ ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ఆయన స్పందిస్తూ.. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని స్థానిక వైసీపీ నాయకులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు పార్టీ శ్రేణులు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. సోమవారం సాయంత్రం స్టీల్‌ప్లాంట్‌లోని ఒక పెద్ద పేలుడు సంభవించింది. 150 టన్నుల లాడిల్ నుండి కరిగిన ఉక్కు ఒక్కసారిగా కిందపడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా... మరో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.

# 'మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి'.. క్షతగాత్రుడి మాటలతో కదిలిపోయాను

ఢిల్లీ: విశాఖ స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు, క్షతగాత్రులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. బాధితులను పరామర్శించిన అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసాను వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, కాంట్రాక్ట్ లేదా పర్మినెంట్ అనే తేడా లేకుండా మృతుల కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించిన వివరాలను లోకేష్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనంగా రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రతి కుటుంబానికి అందిస్తున్నట్లు తెలిపారు. నిన్న రాత్రి ఘటనా స్థలాన్ని సందర్శించిన కుమారస్వామి, ఆ మేరకు హామీ ఇచ్చారని చెప్పారు. కుటుంబంలో చదువుకున్న వారికి పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వడంపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నిబంధనల గురించి ప్రస్తావించగా, "అవసరమైతే కేబినెట్‌కు తీసుకెళ్లైనా దీన్ని సాధిస్తాం, ఇది నా బాధ్యత" అని కుమారస్వామి స్పష్టం చేశారని లోకేష్ వివరించారు. ప్రభుత్వం కేవలం హామీలు ఇచ్చి చేతులు దులుపుకోదని, బాధితులకు శాశ్వతంగా అండగా నిలుస్తుందని లోకేష్ స్పష్టం చేశారు. "నిన్న సాయంత్రం 4:10 గంటలకు ప్రమాదం జరగగానే కలెక్టర్, సీపీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. హోం మంత్రి అనిత, ఎంపీ శ్రీభరత్, పల్లా శ్రీనివాస్ కూడా వచ్చారు. కేంద్ర మంత్రులు కుమారస్వామి, వర్మ కూడా వెంటనే స్పందించి పరిస్థితిని సమీక్షించారు. కుమారస్వామి గారు ఇచ్చిన ఆదేశాల మేరకు, ఈరోజు తేదీ మారేలోపే 8 మంది మృతుల కుటుంబాల అకౌంట్లలోకి తక్షణ సాయంగా రూ.25 లక్షల జమ చేస్తాం. దీనితో పాటు పీఎఫ్, స్టీల్ ప్లాంట్ నిబంధనల ప్రకారం రావాల్సిన మిగతా పరిహారం కూడా త్వరలోనే అందిస్తాం" అని తెలిపారు. ప్రమాదం జరిగిన తీరుపై లోతైన దర్యాప్తు జరుగుతుందని లోకేష్ అన్నారు. "ఇది కింద నుంచి లీకవ్వలేదు, పైనుంచి పొంగలేదు. ద్రవ ఉక్కు బయటకు కక్కినట్లుగా ఉంది. దీని వెనుక కారణాలను నిగ్గు తేల్చేందుకు ముగ్గురు సీనియర్ అధికారులతో ఉన్నతస్థాయి కమిటీని వేశాం. వారు ఈరోజే విశాఖ వచ్చి కార్మికులతో మాట్లాడి నివేదిక సమర్పిస్తారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయి" అని వివరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరిగిన ఓ సంఘటనను లోకేష్ ఉద్వేగంగా పంచుకున్నారు. "గాయపడిన శ్రీనివాస్ అనే కార్మికుడిని పరామర్శిస్తే, ఆయన తన ఆరోగ్యం గురించి కాకుండా 'అయ్యా, మమ్మల్ని కాదు, దయచేసి విశాఖ ఉక్కును కాపాడండి. ఉక్కుతో కుటుంబాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి' అని వేడుకున్నారు. ఆ మాటలు కార్మికులకు ఫ్యాక్టరీతో ఉన్న అనుబంధాన్ని తెలియజేశాయి. ఆయన మాటలు నన్ను కదిలించాయి" అని అన్నారు. గతంలో వాజ్‌పేయి, చంద్రబాబు హయాంలో రూ.15 వేల కోట్ల ప్యాకేజీతో ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకున్నామని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా కార్మిక కుటుంబాలకు అదే విధంగా ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉత్తరాంధ్ర రాష్ట్రాలు భారీ పెట్టుబడుల నేపథ్యంలో వైద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, యువతకు శిక్షణ ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని లోకేష్ హామీ ఇచ్చారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన.. హైదరాబాద్‌లో మొదలైన వాన జోరు

హైదరాబాద్: తెలంగాణలో మంగళ, బుధవారాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40 నుంచి 50కి.మీ వేగంతో ఈదురుగాలులతో వర్షాలు పడొచ్చని పేర్కొంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాలకు మోస్తరు వర్ష సూచన ఉన్నట్లు తెలిపిన వాతావరణ శాఖ అధికారులు.. కామారెడ్డిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే, బుధవారం వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

హైదరాబాద్‌లో భారీ వర్షం

మరోవైపు, హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నగరంలో పలు చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలుల తీవ్రతకు రామ్‌నగర్‌లోని వీఎస్టీ రోడ్డులో భారీ వృక్షం నేలకొరిగింది. అలాగే, హైదర్‌గూడలోనూ ఓ భారీ వృక్షం నేలకొరగడంతో ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. పలుచోట్ల రహదారులపై వర్షం నీరు చేరింది. ముషీరాబాద్‌లో ఈదురుగాలులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది.

# దశాబ్దాల విధానానికి స్వస్తి.. అణుబాంబులను మోహరించిన భారత్!

12 అణ్వస్త్రాలను ప్రయోగానికి సిద్ధంగా ఉంచిన భారత్

ఢిల్లీ: భారతదేశ రక్షణ, అణు ఆయుధ విధానంలో చరిత్రాత్మక మార్పు చోటుచేసుకున్నట్లు సమాచారం. దేశ రక్షణ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా భారత్ ప్రయోగించేందుకు సిద్ధంగా ఉండేలా 12 అణుబాంబులను మోహరించినట్లు అంతర్జాతీయ ఆయుధాల పర్యవేక్షణ సంస్థ 'స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' (సిప్రి) తన తాజా నివేదికలో సంచలన విషయాన్ని వెల్లడించింది. దశాబ్దాలుగా అనుసరిస్తున్న వ్యూహాత్మక విధానాన్ని పక్కనపెట్టి భారత్ ఈ అడుగు వేయడం అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. సాధారణంగా శాంతి సమయాల్లో భారత్ తన అణుబాంబులను, వాటిని ప్రయోగించే క్షిపణులు లేదా యుద్ధ విమానాలను వేర్వేరు ప్రాంతాల్లో భద్రపరుస్తుంది. కానీ ఇప్పుడు తొలిసారిగా అణుబాంబులను నేరుగా ప్రయోగించే వ్యవస్థలతో అనుసంధానించి, సైనిక స్థావరాల్లో లేదా భూగర్భ కేంద్రాల్లో యుద్ధానికి సిద్ధంగా ఉంచినట్లు సిప్రి నివేదిక పేర్కొంది. జూన్ 8న విడుదలైన ఈ నివేదిక ప్రకారం.. జనవరి 2026 నాటికి భారతదేశం వద్ద ఉన్న మొత్తం అణు ఆయుధాల సంఖ్య దాదాపు 190కి చేరింది. గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య కొద్దిగా పెరిగింది. వీటిని భూమి, గగనతలం, సముద్రం.. ఈ మూడు మార్గాల ద్వారా ప్రయోగించే సామర్థ్యాన్ని భారత్ తన సామర్థ్యాన్ని ఆధునీకరించింది. ముఖ్యంగా అణు జలాంతర్గాముల్లో ఈ సరికొత్త వ్యూహాత్మక అణుబాంబులను మోహరించి సముద్ర గర్భంలో నిరంతర నిఘా నిర్వహిస్తున్నట్లు నివేదిక స్పష్టం చేసింది. క్షిపణులను ముందే కంటైనర్లలో సిద్ధంగా ఉంచే సాంకేతికతను భారత్ అభివృద్ధి చేయడం వల్ల.. శాంతి సమయంలోనూ క్షిపణులతో అణుబాంబులను అనుసంధానించే ఈ విధానం సాధ్యపడిందని రక్షణ నిపుణులు భావిస్తున్నారు. శత్రువుల నుంచి ముప్పు పొంచి ఉన్నప్పుడు అత్యంత వేగంగా స్పందించేందుకు ఈ వ్యూహం ఉపయోగపడుతుంది. అయితే అణ్వస్త్రాలను మోహరించినప్పటికీ భారత్ తన ప్రాథమిక సూత్రమైన 'నో ఫస్ట్ యూజ్' విధానానికి కట్టుబడి ఉందని నివేదిక స్పష్టం చేసింది. దీని ప్రకారం భారతదేశం ఏ దేశంపైనా మొదటగా అణు దాడి చేయదు. ఒకవేళ శత్రుదేశం భారత్‌పై గానీ, భారత బలగాలపై గానీ అణు దాడికి పాల్పడితే.. దానికి ప్రతీకారంగా మాత్రమే భారత్ తన అణు ఆయుధాలను ప్రయోగిస్తుంది. ఏ దేశంతోనూ ఆయుధాల పోటీ పడకుండా.. కేవలం శత్రువులను నిరోధించేందుకు మాత్రమే పరిమితమైన, అత్యంత ప్రభావవంతమైన అణు సామర్థ్యాన్ని భారత్ కలిగి ఉందని సిప్రి నివేదిక వెల్లడించింది.

# కేసీఆర్, భాజపా నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్




అసెంబ్లీకి రండి.. చర్చిద్దాం. మా పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీతోనే మీకు సమాధానం ఇప్పిస్తా. నాలుగు రోజులు చర్చపెట్టి వివరిస్తా" అని కేసీఆర్, భాజపా నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

'రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు కూడా గెలిస్తేనే కేంద్రంలో మోదీ ప్రధాని అయ్యారు. ఆయన సబర్మతీ రివర్‌ఫ్రంట్ కడితే ఆహా.. ఓహో.. అబ్బా అని పొగుడుతారు. కానీ మనకు అవసరమైన మూసీ రివర్ ఫ్రంట్‌ను మాత్రం అడ్డుకుంటారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఎంపీ స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములు కారా? మన అభివృద్ధికి, మన ప్రజల అవసరాలు తీర్చేందుకు ఎందుకు ప్రయత్నించరు? ఎంతకాలం గుజరాత్‌కు గులాంలుగా ఉంటారు? ఈ నగరాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఇక్కడి ఎంపీలకు లేదా? నగర తాగునీటి అవసరాలకు గోదావరి, సింగూరు జలాలు, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్, మూసీ ప్రక్షాళనలకు అనుమతులు, నిధుల కోసం ఎందుకు పాటుపడరు?..' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. 'మున్సిపల్ వార్డు ఎన్నికలకు సైతం మోదీ పేరు చెప్పి ఓట్లు అడుగుతారు. ఇక్కడ మన మోరీలో ముకికి తీయాలంటే మోదీ వస్తారా? అందుకే ఇక్కడే ఉండి పనులు చేసేవారిని, ఇక్కడి సమస్యలు తెలిసిన వారిని గెలిపిస్తే సమస్యలు పరిష్కారమవుతాయి..' అని అన్నారు. 'పదేపదే నేనే చేశానని అడుగుతున్న వాళ్లు.. ప్రస్తుతం ఫామ్‌హౌస్‌లో ఉన్న కేసీఆర్ పదేళ్లలో, ప్రధాని మోదీ పన్నెండేళ్లలో ఏం చేశారో చెబితే.. గత రెండేళ్లలో నేనేం చేశానో చెబుతా. ఈ అంశంపై అసెంబ్లీలో నాలుగు రోజులు చర్చ పెడతాం. నేనేం చేశానో, ఏం ప్రణాళికలున్నాయో పీఏసీ ఛైర్మన్ గాంధీతోనే చెప్పిస్తా..' అని చెప్పారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మియాపూర్‌లో దాదాపు రూ.1,675 కోట్ల విలువైన..సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కార్యాలయ భవనం సహా వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

'రాజకీయాలు, జెండాలు, అజెండాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వివక్ష, వితండవాదం లేకుండా ప్రతిపక్ష పార్టీలు ముందుకు రావాలి. 2009 ఎన్నికలకు ఆర్నెల్ల ముందు రాజకీయం చేద్దాం.. అప్పటిదాకా అభివృద్ధికి సహకరించాలి. చేతనైతే కేసీఆర్, కిషన్‌రెడ్డి విలువైన సూచనలివ్వాలి కానీ, అబద్ధాలు, అవినీతి, అహంకారంతో అడ్డుపడొద్దు. మీ చీకటి ఒప్పందాలను ప్రజలు గమనిస్తున్నారు.

నేను ఢిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలిసిన ప్రతిసారి మూడు రోజుల తర్వాత వారిని కలిసి.. పాలల్లో ఉప్పు వేసినట్లు.. పనులు చేస్తే ఆయనకే పేరొస్తదని కిషన్‌రెడ్డి చెడగొడతారు. ఇలాగే అభివృద్ధికి అడ్డం పడితే రాబోయే రోజుల్లో ప్రజలు పుట్టగతుల్లేకుండా తీర్పు ఇస్తారు. మీరు మళ్లీ ఢిల్లీ వెళ్లకుండా చేస్తారు..' అని ముఖ్యమంత్రి అన్నారు.

'ప్రధాని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నివసించే ఢిల్లీలో కాలుష్యం సమస్య. ముంబైలో వరదనీరు, ట్రాఫిక్, మురికివాడల సమస్యలు. ఐటీకి పేరెన్నికగన్న బెంగళూరులో ట్రాఫిక్ సమస్య. ఇంటినుంచి వెళ్తే ఎయిర్‌పోర్టుకు చేరేందుకు ఎంత సమయం పడుతుందో తెలియదు. చెన్నైలో అపార్ట్‌మెంట్లు, కాలనీలు వర్షమొస్తే నీళ్లలోనే. కోల్‌కతాలో బయటకు వెళ్లినవారు ఇంటికి ప్రాణాలతో తిరిగి వస్తారో లేదో తెలియని శాంతిభద్రతల సమస్య. వాటి తీవ్రతను అర్థం చేసుకునే హైదరాబాద్‌కు ఆ దుస్థితి రాకుండా నిపుణుల సూచన మేరకు మూడు కార్పొరేషన్లు చేశాం. ప్రజల సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కారమయ్యేలా సరిహద్దులు నిర్ణయించాం..' అని రేవంత్ తెలిపారు.

నగరంలోని పేదలకు.. సమీపంలోని ప్రభుత్వ భూముల్లో లక్ష ఎల్ఐజీ, ఎంఐజీ గృహాలను నిర్మించేందర్నికు ప్రణాళిక సిద్ధమవుతోంది. మంత్రి పొంగులేటి త్వరలో పథకాన్ని ప్రకటిస్తారు. అందుకు ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి స్వాధీనం చేసుకుంటున్నాం. మహిళలను కోటీశ్వరులను చేస్తామనే మాటను నిలబెట్టుకుంటున్నాం. మహిళా సంఘాలకు పెట్రోలు బంకులిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం. మహిళలు తయారుచేసిన ఉత్పత్తులు విక్రయించుకునేందుకు ప్రముఖ ఐటీ కంపెనీల మధ్య మూడున్నర ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటుచేశాం. అమెజాన్ వెబ్‌సైట్‌లో తమ ఉత్పత్తులను విక్రయించుకునే వసతి కల్పించాం. అన్ని పార్టీల నేతలు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి. ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచి రాజకీయాలు చేద్దాం. నగరానికి వలస వచ్చేవారికి కావాల్సింది విద్య, వైద్య సదుపాయాలే. వాటిని బలోపేతం చేద్దాం" అని సీఎం పిలుపునిచ్చారు.

# రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశంలో పాల్గొంటారు. మరుసటి రోజు గురువారం నాడు రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించే నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొంటారు. ఈ సమావేశం ఉదయం 9:15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. అనంతరం ఢిల్లీ నుంచి బయలుదేరి రాత్రి 9.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.

# రాష్ట్ర కేబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తోంది

హైదరాబాద్: తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ నాయకులపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరంగల్ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుంటే... హరీష్ రావు మాత్రం అబద్ధాలు ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు. "రాష్ట్ర క్యాబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తుంటే.. హరీష్ రావు నిత్యం అబద్ధాలు చెబుతున్నారు" అని భట్టి విమర్శించారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుని, దివాలా తీయించిందని ఆయన ఆరోపించారు. మరి నాడు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సన్నబియ్యం ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వ విజయాలను ఆయన పంచుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే 76,000 ప్రభుత్వ ఉద్యోగాలు అందించిందని, రైతులకు అండగా నిలుస్తూ తడిసిన, దెబ్బతిన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తోందని తెలిపారు. అలాగే రుణమాఫీ పథకాన్ని నిలకడగా అమలు చేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన దేవాదుల ప్రాజెక్టును తాము వేగవంతం చేశామన్నారు. గత ప్రభుత్వం డిస్కమ్‌లకు బకాయిలు పెట్టడం వల్లే విద్యుత్ సమస్యలు వచ్చాయని, తాము ఆ బకాయిలను చెల్లిస్తూ విద్యుత్ సరఫరాను మెరుగుపరిచామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని చెప్పారు. రఘునాథపల్లిలో 230 కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు.

# హర్మ్యాజ్ జలసంధి వద్ద కుప్పకూలిన అమెరికా హెలికాప్టర్!

ఢిల్లీ: అమెరికా సైన్యానికి చెందిన అపాచీ హెలికాప్టర్ సోమవారం హర్మ్యాజ్ జలసంధి సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్‌లోని ఇద్దరు సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారని, వారికి ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ధృవీకరించారు. న్యూయార్క్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ట్రంప్, "పైలట్లు క్షేమంగా ఉన్నారు, ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు" అని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక నివేదికను మంగళవారం విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ప్రపంచం చమురు రవాణాలో ఐదో వంతు వాటా కలిగిన హర్మ్యాజ్ జలసంధి అత్యంత కీలకమైన ప్రాంతం. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో ఈ ప్రమాదం సంభవించడం గమనార్హం. ఇది శత్రువుల దాడి వల్ల జరిగిందా లేదా సాంకేతిక లోపం కారణంగా కుప్పకూలిందా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రాంతంలో ఇరాన్ కార్యకలాపాలను నియంత్రించే విధుల్లో భాగంగానే ఈ హెలికాప్టర్ సేవలందిస్తున్నట్లు తెలుస్తోంది.

# ధాన్యం పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయం చేస్తున్నారు

హైదరాబాద్: ధాన్యం పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయం చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. '10 రకాల పంటలకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక మోసం చేసింది. బోనస్‌ను సన్న ధాన్యానికే పరిమితం చేశారు. అదీ ఒక్క సీజన్‌కే. గతేడాది, ఈ సారి యాసంగిలో సన్నాలు అమ్మిన రైతులకు బోనస్ ఇవ్వలేదు. తెలంగాణలో 52 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు కేంద్రం, రాష్ట్రం మధ్య ఒప్పందం జరిగినా.. సీఎం రైతుల్ని తప్పుదారి పట్టిస్తున్నారు. కేంద్రం మొత్తం పంట సేకరిస్తే ఆ వడ్లను ఏం చేయాలి? ఆ డబ్బు ప్రజలదే కదా? పార్టీలు మారడంలో, అవినీతి-అక్రమాల ఆరోపణల్లో, పదవులు తెచ్చుకోవడంలో రేవంత్‌రెడ్డి సమర్థుడు. ఆ కోణంలోనే ఆయన సీఎం పదవి కూడా తెచ్చుకున్నారు' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం భవిష్యత్ క్రిటికల్ మినరళ్లపైనే ఆధారపడి ఉందని.. దేశ భద్రత, పారిశ్రామిక అభివృద్ధికి మోదీ ప్రభుత్వం భారీ ప్రణాళికలు రూపొందిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. క్రిటికల్ మినరళ్ల నుంచి కోల్ గ్యాసిఫికేషన్ వరకు దేశాన్ని 'మినరల్ పవర్'గా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. 2014 నుంచి కేంద్ర బొగ్గు, గనుల శాఖ సాధించిన విజయాలు, సంస్కరణలపై ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. మైనింగ్ ప్రభావిత ప్రాంతాలకు ఖర్చుచేయాల్సిన డీఎంఎఫ్ నిధుల్ని గత భారాస, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు దారి మళ్లించి ఇతర అవసరాలకు ఖర్చు చేశాయని ఆక్షేపించారు. గత ప్రభుత్వం సిద్దిపేట జిల్లాకు నిధుల్ని తీసుకెళితే.. ప్రస్తుత సీఎం.. ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ కోసం ఖర్చుచేశారని, సింగరేణి నిధుల్ని స్కూళ్లకు వెచ్చిస్తున్నారని విమర్శించారు. 2028 ఎన్నికల్లో రాష్ట్రంలో వచ్చేది భాజపా ప్రభుత్వమేనన్నారు. సింగరేణి ఉద్యోగులు చెల్లిస్తున్న ఆదాయపు పన్ను మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేయాలని.. లేదంటే తాము అధికారంలోకి వచ్చాక చేస్తామని ప్రకటించారు. "20వ శతాబ్దం ఆయిల్ ఎకానమీదైతే, 21వ శతాబ్దం క్రిటికల్ మినరల్స్ ఎకానమీది. ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌పై యుద్ధంలో మనం క్రిటికల్ మినరళ్లను వాడాం. విషయం తెలిసిన ఒక దేశం భారత్‌కు క్రిటికల్ మినరళ్ల సరఫరా నిలిపేసింది. ఇప్పటి వరకు 93 శాతం దిగుమతి చేసుకుంటుండగా.. తాజా పరిణామాల నేపథ్యంలో గనుల శాఖ ద్వారా ఆ పరిస్థితిని మార్చబోతున్నాం. అర్జెంటీనాలో ఐదు క్రిటికల్ మినరల్ బ్లాక్‌లను కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల భాగస్వామ్య సంస్థ 'కాబిల్' సొంతం చేసుకుంది. త్వరలో ఉత్పత్తి ప్రారంభిస్తాం. ఆస్ట్రేలియా, అమెరికాలతోనూ ఈ ఖనిజం కోసం చర్చలు జరుపుతున్నాం. దేశంలోనూ అన్వేషణ వేగవంతం చేశాం. గుజరాత్, మహారాష్ట్ర, ఏపీ, ఒడిశాలలో క్రిటికల్ మినరల్ ప్రాసెసింగ్ పార్కులు ఏర్పాటు చేస్తాం. యూపీఏ హయాంలో బొగ్గు, గనుల కేటాయింపులో రూ.1.8 లక్షల కోట్ల కుంభకోణాలు జరిగాయి. ఒక్క అవినీతి ఘటనా జరగలేదని గర్వంగా చెబుతున్నా. పారదర్శకంగా ప్రైవేటు సంస్థలకు కేటాయించిన గనులతో రెండేళ్లలో 800 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. ప్రత్యక్షంగా 5 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. గతంలో విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు కొరత ఉండేది.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. క్రిటికల్ మినరళ్ల అన్వేషణ, రీసైక్లింగ్‌కు రూ.32 వేల కోట్లు.. బొగ్గుతో సింథటిక్ గ్యాస్, హైడ్రోజన్, అమ్మోనియా, ఎరువులు, పెట్రోకెమికల్స్ ఉత్పత్తికి కోల్ గ్యాసిఫికేషన్‌కు రూ.46 వేల కోట్ల ప్రోత్సాహకాలను ప్రకటించాం. గ్యాసిఫికేషన్‌తో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని కిషన్‌రెడ్డి వివరించారు. కేంద్రమంత్రిగా తాను భారాస హయాంలో 40కిపైగా లేఖలు రాసినా స్పందించలేదని.. ఇప్పుడేమో కేటీఆర్ తనకు లేఖలు రాస్తున్నారని పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ

మొదటి పేజి తరువాయి

కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులను స్వయంగా అడిగి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. అనంతరం స్టీల్ ప్లాంట్‌లోని ప్రమాద స్థలాన్ని పరిశీలించి యాజమాన్యం, ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు. గాయపడిన వారికి రూ. 10 లక్షల చొప్పున సాయం అందిస్తామని, వారి పూర్తి చికిత్స ఖర్చులను ఆర్.ఐ.ఎన్.ఎల్. భరిస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగం కల్పిస్తామన్నారు. పదవీ విరమణ ప్రయోజనాల కింద రెగ్యులర్ ఉద్యోగులకు రూ. 1.72 కోట్లు, కాంట్రాక్టు ఉద్యోగులకు రూ. 45.75 లక్షలు అందుతాయని వివరించారు. మృతుల పిల్లల చదువులకు కూడా యాజమాన్యం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. గత 30 ఏళ్లలో ఇలాంటి ఘోర దుర్ఘటన జరగలేదని పవన్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన ముందు రోజు రాత్రి కూడా ప్లాంట్‌లో ఇలాంటి చిన్న సాంకేతిక లోపం తలెత్తిందని, అయితే రాత్రి వేళ కార్మికులు ఎవరూ లేకపోవడం వల్ల ఎవరికీ తెలియలేదని తన దృష్టికి తెచ్చారని ఆయన వివరించారు. ప్లాంట్‌లో భద్రతా ప్రమాణాలు, యంత్రాల ఆధునికీకరణపై దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని, వారి నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ కార్మికుల సమస్యలపై, వారి భద్రతపై త్వరలోనే ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి స్వయంగా కార్మికులతో మాట్లాడతానని పవన్ హామీ ఇచ్చారు. ఇలాంటి ఘోర ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం బాధపడి వదిలేయకుండా.. ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు యాజమాన్యం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పశ్చిమ బెంగాల్‌లో పార్టీలో సంక్షోభం.. తృణమూల్ కాంగ్రెస్ ఏమన్నదంటే?

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు పార్టీ అధికారంలో లేదనే సాకుతో విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇది కేవలం అధికారం కోసం చేస్తున్న ద్రోహమని ఆయన ధ్వజమెత్తారు. పశ్చిమ బెంగాల్‌లో అధికారం కోల్పోయిన తృణమూల్ కాంగ్రెస్ ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ నాయకత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన సుమారు 20 మంది లోక్‌సభ ఎంపీలు, పార్లమెంటులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తమను ప్రత్యేక వర్గంగా గుర్తించాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాసినట్లు రెబల్ ఎంపీ కకోలీ ఘోష్ దస్తిదార్ ప్రకటించారు. రాష్ట్రంలో 15 ఏళ్ల టీఎంసీ పాలనకు తెరదించుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ ఓటమి అనంతరం పార్టీలో అసమ్మతి జ్వాలలు మిన్నంటాయి. ఇప్పటికే 58 మంది టీఎంసీ ఎమ్మెల్యేలు పార్టీ అధికారిక శాసనసభాపక్ష నేత అభ్యర్థిని కాదని, బహిష్కరణకు గురైన నేతకు మద్దతు తెలపడం గమనార్హం. తాజాగా ఈ సంక్షోభం పార్లమెంటుకు సైతం పాకింది. పార్టీలో పెరుగుతున్న అవినీతి, సీనియర్ నేతలను విస్మరించడం, మమత కుటుంబ సభ్యుల ఆధిపత్యమే ఈ తిరుగుబాటుకు ప్రధాన కారణాలని అసమ్మతి నేతలు ఆరోపిస్తున్నారు. పలువురు రెబల్ ఎంపీలు ఇప్పటికే కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్, బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారితో సమావేశమయ్యారు.

# దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి

## రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై, కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... అహంకారం, అభద్రతా భావం, తీవ్ర నిరాశతోనే రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలకు, తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. "కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందంటే అది రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీల దయాదాక్షిణ్యాల వల్లేమీ కాదు. నేను అంబర్‌పేట్, సికింద్రాబాద్ ప్రజల ఆశీస్సులతో ఢిల్లీకి వెళ్లాను. రేవంత్ రెడ్డికి సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు. తెలంగాణ ప్రజలకు, నా నియోజకవర్గానికి, నా పార్టీకి మాత్రమే నేను జవాబుదారీని" అని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. "రేవంత్ రెడ్డికి దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి. ప్రెస్ క్లబ్ అయినా సరే లేదా అమరవీరుల స్తూపం ముందైనా సరే నేను చర్చకు సిద్ధం" అని ప్రకటించారు. తాను తెలంగాణకు రావాల్సిన ఏ ఒక్క ప్రాజెక్టునైనా అడ్డుకున్నానని నిరూపిస్తే తక్షణమే రాజీనామా చేస్తానని, దీనిపై సీనియర్ జర్నలిస్టులతో ఒక కమిటీని వేసి విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు, మెట్రో ఫేజ్-2 పై సీఎం చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. తుమ్మిడిహట్టి అపాయింట్‌మెంట్ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ఆధారాలు లేని ఆరోపణలు మానేసి, పద్ధతిగా అధికారికంగా అపాయింట్‌మెంట్ కోరాలని సూచించారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ అవినీతి, తప్పుడు నిర్వహణతో మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేశాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు

## బొత్స సత్యనారాయణ

అమరావతి: విశాఖ స్టీల్ ప్లాంట్ ఘోర ప్రమాదంలో గాయపడి కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, కేకే రాజులతో కూడిన బృందం పరామర్శించింది. అనంతరం మీడియాతో బొత్స మాట్లాడుతూ... ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. బాధితులు కోరుతున్న పరిహారం గొంతెమ్మ కోరిక కాదని, ప్రభుత్వం వారి డిమాండ్లను తక్షణమే అంగీకరించాలని చెప్పారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి స్టీల్‌ప్లాంట్‌ను తమ తాబేదార్లకు కట్టబెట్టేందుకు, ప్రైవేటీకరణ చేసేందుకే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఈ కుట్రల వల్లే ప్లాంట్‌లో వరుస ప్రమాదాలు జరుగుతూ కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ నుంచి సమర్థులైన, అనుభవజ్ఞులైన అధికారులను దొడ్డిదారిన బదిలీ చేయడం వల్లే ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుందని బొత్స విమర్శించారు. ఇప్పటికే దాదాపు 10 వేల మంది శాశ్వత, కాంట్రాక్ట్ ఉద్యోగులను అన్యాయంగా తొలగించారని, ఇకనైనా బలవంతపు వీఆర్ఎస్ చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 'ఎల్జీ పాలిమర్స్' తరహాలో కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని, ఈ విషయంలో వైసీపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చి చెప్పారు. అలాగే, బాధితులను పరామర్శించేందుకు జగన్ రేపు విశాఖలో పర్యటిస్తారని వెల్లడించారు.

# భారతీయ జనతా పార్టీ సిరికొండలి మండల శాఖ కార్యవర్గ సమావేశం



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 09:నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో దాస్ ఫంక్షన్ హాల్ నందు భారతీయ జనతా పార్టీ సిరికొండ మండల శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీ దినేష్ కులాచారి పటేల్ గారు హాజరై దిశా నిర్దేశం చేయడం జరిగింది, ముఖ్యంగా ూ × = పైన అవగాహన కల్పించడం జరిగింది. పార్టీ శ్రేణులకు ప్రజా సమస్యల పై పోరాడాలని పిలుపు నివ్వండి జరిగింది, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నక్కరాజేశ్వర్, మండల అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు రాజేందర్ ,బాబురావు. జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రెడ్డి, గంగారెడ్డి, మధు,ప్రభాకర్,శ్రీనివాస్, తుంపల్లి సర్పంచ్ రాజేందర్, రాజు,గంగారం,ధర్మపురి, గోవింద్,లింబాద్రి,సతీష్,భాస్కర్,రాజేశ్వర్,కళ్యాణ్, రవి,రూపేష్, బిట్టు,బన్నీ, రాజు, దాస్,సుమన్, మోహన్,అజయ్,మారుతి,సాయికుమార్,శ్రీనివాస్, రఘు,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 09:ఘనంగా 10వ తరగతి విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవంవిద్యార్థులకు భవిష్యత్తుపై దిశానిర్దేశం చేసిన నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, లక్ష్యసాధనలో పట్టుదల వీడకూడదని జిల్లా విద్యాధికారి (ఐజూ) గారు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కళ్యాణ మండపం రామడుగు లో నిర్వహించిన “10వ తరగతి విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం” కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు, ప్రశంసా పత్రాలను అందజేసిన అనంతరం జిల్లా విద్యాధికారి గారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పలు కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు.జిల్లా విద్యాధికారి గారి ముఖ్య సూచనలు:?పదవ తరగతి ఒక ఆరంభం మాత్రమే: పదవ తరగతి విజయం అనేది ఒక మైలురాయి మాత్రమేనని, ఇది భవిష్యత్తుకు పునాది అని గుర్తుంచుకోవాలి. ఇక్కడితోనే తృప్తి పడకుండా ముమ్మందు మరింత కష్టపడాలి.?స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోండి: ప్రతి విద్యార్థి తమ ఆసక్తులకు అనుగుణంగా ఉన్నతమైన లక్ష్యాలను (గోల్స్) నిర్దేశించుకోవాలి. కేవలం చదువు కోసమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి. సమయపాలన, క్రమశిక్షణే ఆయుధాలు: పై చదువుల్లో ఒత్తిడిని అధిగమించాలంటే నిరంతర సాధన,




క్రమశిక్షణ, సరైన సమయపాలన చాలా ముఖ్యం. స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియా వంటి ఆకర్షణలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి పెట్టాలి.అని అన్నారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బచ్చు పురుషోత్తం గుప్త సేవ ఫౌండేషన్ ఫౌండర్ బచ్చు పురుషోత్తం గుప్తా మాట్లాడుతూ కేవలం మార్కులు, ర్యాంకులు మాత్రమే ముఖ్యం కాదు. విద్యార్థులు పెద్దలను గౌరవించడం, నైతిక విలువలను పెంపొందించుకోవడం ద్వారానే నిజమైన విజయం లభిస్తుంది. విద్యార్థుల ప్రతిభ వెనుక ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల త్యాగాలు ఎంతో ఉన్నాయని, వారి నమ్మకాన్ని నిలబెట్టేలా విద్యార్థులు ప్రవర్తించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వరలక్ష్మి సంతోష్, ఆలయ కమిటి, మండల విద్యాధికారి మరియు ప్రధానోపాధ్యాయులు అధికారులు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కస్తూర్బ విద్యాలయంలో డీఈఓ తనిఖీలు: వసతులపై ఆరా



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 09:సిరికొండ మండలం పరిధిలోని పెద్ద వాల్గోట్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా ఆయన పాఠశాలలోని తరగతి గదులను నిశితంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థినులకు అందుతున్న వివిధ రకాల సదుపాయాలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సమగ్ర అభివృద్ధికి సంబంధించి అక్కడి సిబ్బందికి పలు కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీఈఓ వెంట సిరికొండ మండల విద్యాశాఖాధికారి (వీజూ) రాములు కూడా ఉన్నారు.

# నాలుగు గ్రామాలకు 17 లక్షల నిధులు మంజూరు

**నాలుగు గ్రామాల్లో బోర్లు మంజూరు.**

**తాగు నీటికి పరిష్కారం.వైరా ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు.**



ఏన్కూరు, నేటి శుభోదయ::మండలంలోని ఏన్కూరు, జన్నారం, ఆరికాయలపాడు, నాచారం గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం వల్ల నిధుల కొరత ఏర్పడిన నేపథ్యంలో, తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ‘ఎస్.ఎస్.పి.ఎం’ గ్రాంట్ ద్వారా రూ. 17 లక్షల నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయించారు.ఈ మేరకు మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర వివరాలు వెల్లడించారు. ఈ నిధులతో సదరు గ్రామాల్లో కొత్త బోర్ల ఏర్పాటుతో పాటు, పాడైపోయిన హ్యాండ్ పంపుల మరమ్మతులు చేపడతామని తెలిపారు.అదేవిధంగా, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి ప్రత్యేక కృషితో మరో ఐదు బోర్లను మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పట్ల స్పందించి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు, ఎంపీకి స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వారు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, మేడ ధర్మారావు, రేపల్లెవాడ సర్పంచ్ సురేష్ నాయక్, భాస్కరరావు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పకట్లపాలెంలో ఉత్సాహంగా బడిబాట కార్యక్రమం

**పాల్గొన్న సర్పంచ్ అశ్విని, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు**

**- ప్రభుత్వ పాఠశాల గొప్పదనం వివరించిన హెడ్మాస్టర్ ప్రసాద్, టీచర్ అనిత**

**- ఫలితాల్లో బోనకల్ మండలంలో ప్రభుత్వ విద్యార్థులదే పై చేయి**




బోనకల్, నేటి శుభోదయ : ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, వార్డు సభ్యులు విజ్ఞప్తి చేశారు. 22 మంది విద్యార్థులు ఈ ఏడాది ప్రైవేటు స్కూల్ మానేసి ప్రభుత్వ పాఠశాలలో చేరతామని హామీ ఇచ్చారు. బుధవారం కూడా మిగిలిన పేరెంట్స్ ను కలవాలని నిర్ణయించారు.చొప్పకట్లపాలెం ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ముదిగొండ కృష్ణ ప్రసాద్, టీచర్ దుండేటి అనిత లు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను పేరెంట్స్ కి వివరించారు. ప్రస్తుతం 38 మంది మాత్రమే విద్యార్థులు ఉన్నారనీ, మండలంలో తమ స్కూల్ అన్నింటా మెరుగ్గా ఉందన్నారు. బిల్డింగ్స్, ఆట వస్తువులు, విశాలమైన ప్లే గ్రౌండ్, ఉచితంగా ఇంగ్లీష్ మీడియం విద్య, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది నుంచి చొప్పకట్లపాలెం గ్రామంలో ప్రీ ప్రైమరీ స్కూల్



ప్రారంభం అవుతోంది. ఒక టీచర్, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. టీచర్ కి ఇంటర్మీడియట్, ఆయాకు పదో తరగతి విద్యార్హతలు కాగా మండల విద్యాధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాఠ్య పుస్తకాలు, భోజనం లతో పాటు ఈ ఏడాది నుంచి ఉచితంగా బ్రేక్ ఫాస్ట్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎడ్యుకేషన్ కిట్, యూనిఫారం, షూ, టై అందిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే సమగ్రంగా మనో వికాసం కలిగి ఉంటున్నారని ఋజువౌతోంది. ఈ ఏడాది మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే మంచి ఫలితాలు సాధించిన విషయాన్ని పేరెంట్స్ కు గుర్తు చేశారు. విద్యార్థులకు న్యాయం జరగకపోతే ప్రతి నెలా జరిగే పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (పి.టి.ఎం) లో ప్రశ్నించే అవకాశం, అధికారం పేరెంట్స్ కి ఉందన్నారు. అన్ని అంశాల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారనీ ప్రైవేటు స్కూల్ లో ఎవరు, ఎలా బోధన చేస్తున్నారో కూడా పేరెంట్స్ గమనించాలి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బండి జయమ్మ, జెడ్.పి.హెచ్.ఎస్ చిరునోముల ఉపాధ్యాయులు షేక్ ముంతాజ్, కె.వెంకటేశ్వర్లు, ఎం.తిరుపతిరావులతో పాటు క్రై సంస్థ బాధ్యులు అరుణ, వార్డు సభ్యులు బోయినపల్లి లక్ష్మి, కొండేటి అప్పారావు, మాజీ సర్పంచ్ శ్రీలక్ష్మి, మాజీ వార్డు సభ్యులు ఆవుల నాగేశ్వరరావు, తన్నీరు హనుమంతరావు, మల్టీ పర్పస్ వర్కర్స్ బోయన సుధాకర్, దరిశ రాము తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం,రాగి అంబలి,దాత (గట్టు) కు ఘన సన్మానం

**వెల్జాల్ (చలివేంద్రం),(రాగి అంబలి)పంపిణి విజయవంతం**

**-వెల్జాల్ బీజేపీ నాయకుడు,ఆచారి అభిమాని, వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ (గట్టు)**




నేటిశుభోదయ: తలకొండపల్లి:వెల్జాల్ గ్రామంలో 70 రోజుల పాటు ప్రజల దాహార్తి కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రం,రాగి అంబలి పంపిణీ విజయవంతం.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వేసవికాలం ప్రజల దహార్తి తీర్చడానికి వెల్జాల్,పరిసర ప్రాంత ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి వసతి (చలివేంద్రం) మరియు (రాగి అంబలి) కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ప్రజలకు సేవ అందిస్తున్న వెల్జాల్ బీజేపీ నాయకుడు,ఆచారి అభిమాని, వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ (గట్టు) ను ఘనంగా సన్మానించిన,మిత్రులు,70రోజుల పాటు మంచినీరు, రాఖీ అంబలి పంపిణీ చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు.తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా...రాఘవేందర్ గౌడ్ స్నేహితులు మాట్లాడుతూ..వేసవికాలం ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి,మంచినీటి సౌకర్యం మరియు రాగి అంబలి ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం చాలా సంతోషకరమైన విషయం, గ్రామంలోని ఎస్బిఐ బ్యాంక్ దగ్గరికి వచ్చిన ప్రజలు వాహనదారులు, చక్కటి నీరు మజ్జిగ అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు,




గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని, అదేవిధంగా గ్రామంలోని పిఏసిఎస్ సహకార సంఘం గోదాం దగ్గర అమాలి కార్మికులకు,మంచినీటి సౌకర్యం, రాగి అంబలి పంపిణీ చేయడంతో అమలి కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సేవా కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలు, ప్రయాణికులు మరియు అవసరంలో ఉన్నవారు వేసవి తీవ్రత నుంచి ఉపశమనం పొందుతున్నారు.సమాజ సేవ పట్ల మీ అంకితభావం, మానవతా దృక్పథం అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తోంది."ప్రజాసేవే పరమో ధర్మః" అనే భావనతో నిర్వహిస్తున్న ఈ అంబలి కేంద్రం విజయవంతంగా కొనసాగాలని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాము.తిరుమణి రాఘవేందర్ గౌడ్ కు అభినందనలు మరియు శుభాకాంక్షలు.తెలిపారు.ఈ కార్యక్రమంలో అయిల్ శ్రీశైలం గౌడ్,ఇంజమురి నరసింహ, అయిల్ కుమార్ గౌడ్,రిపోర్టర్ విజయ్ యాదవ్,ఆంజనేయులు,సదక్ ఆలీ,విజేందర్ రెడ్డి,శేఖర్, రామ కృష్ణ, రాజు, రాజేష్, మహేష్, పవన్,శరత్,వినోద్,రవి,మల్లేష్,శేఖర్,తిరుపతి,వెంకటయ్య,అమాలి కార్మికులు రైతులు మహిళలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# 12 ఏళ్ల బాలిక అత్యాచారం ఘటనపై మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విచారం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన అత్యాచారం ఘటనపై మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు చైతన్యవంతమైన సమాజం ఉన్న ఖమ్మంలో జరగడం బాధాకరమని పువ్వాడ అన్నారు. బాధిత బాలిక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని తెలిపారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేసి ఆదుకోవాలని, నిందితుడిని అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల భద్రత ప్రభుత్వం కర్తవ్యంగా ఉండాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచించారు.

# భారత రాష్ట్ర సమితి లో పలువురికి చేరికలు



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 09:సిరికొండ మండలం హుస్సేన్ నగర్ తినేటి నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు అజ్జు కుమ్మరి బాలయ్య చెంచుల భూమయ్య కొండూరు సంతోష్ కొండూరు గంగమల్లు బాధ మల్లయ్య దేశెట్టి గణేషు కొండూరు సంతోష్ మల్లెల రాజారాం బాజిరెడ్డి జగనన్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా వారు బి ఆర్ స్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పనిచేస్తామని రూరల్ నియోజకవర్గం మల్లి బి ఆర్ స్ నే గెలిపిస్తామని బాజిరెడ్డి జగన్ నాయకత్వం లో ముందు కు సాగుతామని తెలిపారు

# మూసాపేట్‌లో అక్రమ నిర్మాణాలపై స్థానికుల ఆందోళన

**మౌలిక సదుపాయాలపై పెరుగుతున్న ఒత్తిడి.. అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు**



కూకట్పల్లి, జూన్ 09(నేటిశుభోదయ):కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ ప్రాంతంలో అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారనే ఆరోపణలపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ భారీ నిర్మాణాలు వెలుస్తున్నప్పటికీ, వాటికి అనుగుణంగా డ్రైనేజీ, తాగునీటి సరఫరా, రహదారుల విస్తరణ వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు.మూసాపేట్‌లోని అంజనేయ నగర్, ఏజీఐ కాలనీ పరిధిలో నిర్మాణంలో ఉన్న కొన్ని బహుళ అంతస్తుల భవనాలపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అనుమతులకు మించి అంతస్తులు నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదని, ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.భారీ అపార్ట్‌మెంట్లు పెరుగుతున్న కొద్దీ ఇప్పటికే ఇరుకుగా ఉన్న కాలనీ రహదారులు మరింత రద్దీగా మారాయని, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు చెబుతున్నారు. వర్షాకాలంలో డ్రైనేజీ వ్యవస్థ సామర్థ్యాన్ని మించి ఒత్తిడి పెరగడంతో మురుగునీరు రోడ్లపైకి వచ్చి కాలనీలు జలమయం అవుతున్నాయని పేర్కొంటున్నారు.అలాగే, కొత్త భవనాల నిర్మాణంతో జనాభా పెరుగుతున్నప్పటికీ తాగునీటి వనరుల విస్తరణ జరగకపోవడంతో నీటి సమస్య మరింత తీవ్రంగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న రోడ్ల కారణంగా విద్యార్థులు, వృద్ధులు, మహిళలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.“అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయంటే సంబంధిత శాఖల అధికారులు ఎక్కడ ఉన్నారు అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?” అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.మూసాపేట్ ప్రాంతంలో సమగ్ర సర్వే నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే డ్రైనేజీ, తాగునీరు, రహదారుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ప్రజలు ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీ అధికారులను కోరుతున్నారు.

# బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి కఠిన శిక్ష విధించాలి

**- ఖమ్మం బాలికపై అత్యంత దారుణ లైంగిక దాడి ఘటనను సీపీఎం తీవ్రంగా ఖండిస్తుంది- నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి- బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి- సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో 12 సంవత్సరాల బాలికపై జరిగిన అత్యంత అమానుషమైన లైంగిక దాడి ఘటనను సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాధిత బాలికను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, బాలికపై లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా, ఆధారాలు లేకుండా చేయాలనే దురుద్దేశంతో నాలుగు అంతస్తుల భవనం పైనుంచి కిందకు తోసివేయడం సభ్య సమాజం తలదించుకునే అత్యంత ఘోరమైన నేరమని అన్నారు. మహిళలు, బాలికలపై రోజురోజుకు పెరుగుతున్న లైంగిక దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, చట్టాల పట్ల నేరస్తులకు భయం లేకపోవడమే ఇలాంటి ఘటనలకు కారణమవుతోందని అన్నారు. ప్రభుత్వం మహిళల భద్రత విషయంలో మాటలకే పరిమితం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి అత్యంత కఠిన శిక్ష విధించాలని కోరారు. బాధిత బాలికకు మెరుగైన వైద్య చికిత్సను పూర్తిగా ప్రభుత్వ ఖర్చులతో అందించడంతో పాటు, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవిటి సరళ మాట్లాడుతూ బాలికలపై, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు




ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నేరస్తులపై ఉదాహరణాత్మక శిక్షలు అమలు చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి సీపీఎం సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తోందని, న్యాయం జరిగే వరకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, నగర నాయకులు పత్తిపాక నాగ సులోచన, భాగం అజిత, కూచిపూడి నరేష్, బీబీ ,కుమారి, సుజిత, పావని, అమీనా తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యుత్ సేవలు అందించటమే సంస్థ లక్ష్యం

**- కిలో మీటర్ లోపు ఉచితంగా విద్యుత్ లైన్ ఏర్పాట్లు**

**విద్యుత్ శాఖ కూసుమంచి ఏడీ పి.వెంకట్**



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మెరుగైన విద్యుత్ సేవలు అందించటమే సంస్థ లక్ష్యమని విద్యుత్ శాఖ కూసుమంచి ఏడీ పి.వెంకట్ పేర్కోన్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ను మంగళవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...ఒక కిలో మీటర్ దూరం లో నూతనంగా విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ను గృహ. వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డివిజన్ వ్యాప్తంగా 29,307 మంది లబ్ధిదారులు గృహజ్యోతి పథకం ను వినియోగించుకుంటున్నారని పేర్కోన్నారు. గత నెలలో గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ను వినియోగించుకున్నందుకు రూ.1,16 కోట్ల ను ప్రభుత్వం చెల్లించినట్లు తెలిపారు. ఇటీవల ఈదురుగాలులు, వర్షాలకు డివిజన్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్థంబాలు విరిగినట్లు తెలిపారు. నేలకొండపల్లి మండలం లోనే 215 స్థంబాలు విరిగినట్లు పేర్కోన్నారు. సిబ్బంది రాత్రింబవళ్లు కష్టపడి పునరుద్ధరణ పనులు సకాలంలో పూర్తి చేశారని అన్నారు. ప్రజాదర్బార్ లో డివిజన్ వ్యాప్తంగా 1,112 దరఖాస్తులు విద్యుత్ సమస్యల పై అందినట్లుతెలిపారు. వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపడుతునట్లు తెలిపారు. చెరువుమాధారం లో సోలార్ విద్యుత్ పనులు మరో 20 రోజులలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకరానున్నట్లు తెలిపారు. పెండింగ్ బిల్లుల వసూళ్ల కు స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యుత్ చౌర్యం ను సహించేది లేదని హెచ్చరించారు. ఎక్కడైనా చౌర్యం జరిగితే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఈ జీ.రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బాసటగ నిలిచిన మంత్రి తుమ్మల



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం స్థానిక 31వ డివిజన్ కి చెందిన గుంజా రామకృష్ణ అనే వ్యక్తి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో గుండె ఆపరేషన్ చేయించుకోలేక ఆర్థిక పరిస్థితి బాగోలేక సతమతమవుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ వెంటనే స్పందించడం జరిగింది. స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సు తో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రత్యేక చొరవతో వైద్యానికి అయ్యే ఖర్చు రూ 4,00000 (నాలుగు లక్షల రూపాయల) విలువ గల ఎల్ ఓసి చెక్కును మంగళవారం హైదరాబాద్ లో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో అందించడం జరిగింది. బాధితుడు మాట్లాడుతూ మా కుటుంబానికి ఆసరాగా నిలిచి, నా వైద్యానికి అండగా నిలిచిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి,యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని,ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ,ఏ కష్టమొచ్చిన తాము అండగా ఉంటామని ప్రజల సంక్షేమానికి పెద్దపీట అని వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం ఎ.యం.సి డైరెక్టర్ షేక్ లతీఫ్,కరాటే సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు తీర్చేదెన్నడు

**- జిపిఎఫ్ బకాయిలు రాని పెన్షనర్లు**

**- పెన్షనర్లకుఉద్యోగ విరమణ బకాయిలు ఏవి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సమస్యలతో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సతమతమవుతున్నారని,సమస్యలు సత్వరం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జీపిఏటి) రాష్ట్ర కార్యదర్శి మేరి ఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మంగళవారం కృషిభవన్ లో ఎస్జీపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్ల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మేరి ఏసుపాదం మాట్లాడారు. వైద్యశాలల ఎంపిక జరగకుండా,ఈహెచ్ఎస్ విదివిధానాలు లేకుండా పెన్షనర్లకు సమాచారం లేకుండా ప్రీమియం మినహాయింపు చేయటం శోచనీయమని, రాష్ట్ర ప్రభుత్వం సత్వరం స్పందించి పెన్షనర్ల మానసిక ఆందోళనకు పరిష్కారం చూపాలని ఎస్జీపిఏటి రాష్ట్ర కార్యదర్శి మేరి ఏసుపాదం డిమాండ్ చేసారు.రెండు సంవత్సరాలుగా ఉద్యోగ విరమణ చేస్తున్న పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని, వందలాది మంది పెన్షనర్లకు జిపిఎఫ్ బకాయిలు ఇప్పటికి జమకాలేదని, సత్వరమే పెన్షనర్ల జిపిఎఫ్ బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఇప్పటివరకు బకాయిపడ్డ ఐదు విడతల కరువుభత్యం మంజూరు చేయాలని, డిఏ బకాయిలు పెన్షనర్లకు ఏకమొత్తంగా చెల్లించాలని,పిఆర్సిని సత్వరం అమలు చేయాలని పరిశ పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు కేంద్ర ప్రభుత్వం దఫదఫాలుగా పెంచుతున్నదని, దీనిఫలితంగా పెన్షనర్లు మధ్యతరగతి ప్రజానీకం, కార్మికులు, కర్షకులు సతమతమవుతున్నారని, అధిక ధరల భారం పట్ల పెన్షనర్లు ఆందోళన చెందుతున్నారని ఎస్జిపిఏటి జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ తెలిపారు.సమావేశం ముందుగా పెన్షనర్లు ప్రముఖ అధ్యాపకులు బివిరామారావు, కొసరాజు రామకృష్ణయ్య, కాలం వీరభద్రరావు, చావా శ్రీహరి మరణం తో పాటువిశాఖపట్నం ఉక్కుఫ్యాక్టరీ ప్రమాద మృతులకు, దేశ వ్యాపితంగా వడగాడ్పు మృతులకు,ఢిల్లీ అగ్నిప్రమాదం, పడవ ప్రమాదం లో మరణించిన వారికి మౌనం పాటించి, నివాళులు అర్పించింది.సమావేశంలో సీనియర్ పెన్షనర్లు దుగ్గినేని శ్రీనివాసరావు, చీదిరాల వెంకటేశ్వర్లు, వీరభద్రరావు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరి సరిగాలేదని, పెన్షనర్లు చైతన్యవంతంగా ఉండాలని కోరారు.సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు,సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ,మహిళా కార్యదర్శి బోజెడ్ల కృష్ణకుమారి, కార్యదర్శులు ప్రసాదరావు, నాగప్రసాద్, సుధాకర్, రామనాథం, హుస్సేన్, కార్యకర్తలు శివకుమార్,దేవప్రసాద్, ఆదినారాయణ , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మనస్సు కలిచి వేసింది
## వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ఒక మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన తీవ్రంగా తన మనసు కలిచి వేసింది అని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి పేర్కొన్నారు. మంగళవారం ఆమె ప్రతికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక వ్యక్తి అసభ్య ప్రవర్తనకు పాల్పడి, అనంతరం ఆమెను భవనం నుండి తోసివేయడం వంటి అమానవీయ చర్యకు పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటన సమాజాన్ని తీవ్రంగా కలచివేసే విషయం అని తెలిపారు. బాధితురాలి పట్ల జరిగిన ఈ దారుణ చర్యను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. మైనర్ బాలికల భద్రత విషయంలో ఎలాంటి రాజీకి చోటు లేదు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం.ఈ కేసులో ఫోక్స్ చట్టం కింద నిందితుడిపై కేసు నమోదు కావడం సముచితమైన చర్య, దోషికి చట్టం ప్రకారం అత్యంత కఠిన శిక్ష పడేలా వేగవంతమైన, నిష్పక్షపాత విచారణ జరగాలని నేను కోరుతున్నాను అని తెలిపారు. బాధితురాలికి తక్షణ వైద్య సహాయం, మానసిక మద్దతు, పూర్తి న్యాయం అందించాలి. ఆమె కుటుంబానికి ప్రభుత్వం, సంబంధిత అధికారులు అన్ని విధాలుగా అండగా నిలవాలి అని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజంలో అవగాహన పెంపొందించడం, మహిళల భద్రత కోసం చట్టాలను కఠిన అమలు చేయాలని కోరారు.

## ప్రపంచ తెలుగు మహాసభలో పల్లం పిచ్చయ్యకు అభినందన




సత్తుపల్లి , నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమహేంద్రవరంలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొన్న పల్లం పిచ్చయ్యను నిర్వాహకులు ఘనంగా అభినందించారు. చైతన్య సారస్వత పరిషత్తు, శ్రీ శ్రీ కళా వేదికల ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఈ సభలో పిచ్చయ్య కవితా గానంలో భాగంగా 'ప్రతి అక్షరం', అనే స్వీయ కవితను చదివారు.ఈ సందర్భంగా పిచ్చయ్యను చైతన్య సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు,శ్రీశ్రీ కళాపరిషత్ సిఈఓ కత్తిమండ ప్రతాప్,సంస్థ జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం, జాతీయ కన్వీనర్ టి.పార్థసారధి,గ్లోబల్ యూనివర్శిటీ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితర ప్రముఖులు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా పిచ్చయ్యకు సృజన సాహితీ సమాఖ్య నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**: మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి - అశ్వారావుపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

ఖమ్మం, అశ్వారావుపేట, నేటి శుభోదయ ::: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి అశ్వారావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దమ్మపేట మండలంలోని కట్కూరు, వీరభద్రునిగుంపు, పట్వారిగూడెం, మద్దులగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు.




పట్వారిగూడెం గ్రామంలో రాజుపల్లి గ్రామానికి చెందిన 38 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. అనంతరం రూ.2.22 కోట్ల వ్యయంతో పట్వారిగూడెం ఆర్ అండ్ బీ రోడ్డు నుండి పాకలగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.1.93 కోట్లతో మొద్దులగూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి రెడ్డాలపాడు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా



కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ నిర్మాణ పనులకు, రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో మామిళ్ల వారిగూడెం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కేవలం తొమ్మిది నెలల్లోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల వ్యయంతో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా 4,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. కుల, మత, పార్టీ భేదాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను ఆపకుండా కొనసాగిస్తున్నామని మంత్రి అన్నారు . రాష్ట్రవ్యాప్తంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టామని, 99 పాఠశాలల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా కేటాయిస్తామని చెప్పారు.మారుమూల గిరిజన ప్రాంతాలైన పూసుకుంటలో , కొండ రెడ్లు, గుత్తి కోయలు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించడం ద్వారా పేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. అశ్వారావుపేటలో 100 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, ఏటీ సి కళాశాలలను మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టణంలో స్థల సమస్య ఉన్నప్పటికీ ఐదు ఎకరాల్లో గ్రౌండ్ ప్లస్ త్రీ విధానంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి స్థలం లేని పేదలకు అందజేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, అశ్వరావుపేట మునిసిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, ఆత్మ కమిటీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, నిర్మాణ శాఖ పి డి సావేరామ్,జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా నమ్మకమే ఈ ప్రభుత్వ బలం

**మీడియా చిట్ చాట్ లో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తోందని, ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకం, విశ్వాసానికి పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' విజయవంతం కావడమే నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ జూలై 12 నాటికి పూర్తి కాబోతోందని వెల్లడించారు.

### - 14 క్లస్టర్లలో వెల్లువెత్తిన జనసందోహం 24వేల పైచిలుకు దరఖాస్తులు

పాలేరు నియోజకవర్గాన్ని 14 క్లస్టర్లుగా వర్గీకరించి, గత 25 నుండి 30 రోజులుగా 'ప్రజల వద్దకే ప్రభుత్వం' అనే నినాదంతో ప్రజా దర్బార్ నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. సోమవారంతో ఆఖరి విభాగం పూర్తయిందని, ఈ కార్యక్రమాల ద్వారా దాదాపు 25వేల మంది ప్రజలను తాను వ్యక్తిగతంగా కలిసి, వారి సమస్యలను స్వయంగా కళ్లారా చూసి, చెవులారా విన్నానని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజా దర్బార్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి మొత్తం 24వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 11,000 అర్జీలు, ఆసరా పింఛన్ల కోసం 5,200 అర్జీలు అందినట్లు వివరించారు. అలాగే గృహజ్యోతి పథకం దరఖాస్తులతో పాటు అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, తాగునీరు వంటి స్థానిక సమస్యలపై కూడా ప్రజలు పెద్ద ఎత్తున వినతులు సమర్పించారని చెప్పారు.

### - భూ భారతి చట్టంతో సాదాబైనామాల సమస్యకు శాశ్వత పరిష్కారం

గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చే ముందు సాదాబైనామాల అప్‌లోడ్‌కు అవకాశం ఇచ్చి, ఆ తర్వాత చట్టంలో చేర్చకుండా రైతులను గాలికి వదిలేసిందని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 9,26,000 సాదాబైనామా దరఖాస్తుల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రి మండలి నిబంధనలను సవరించిందని తెలిపారు. గతంలో భూమి అమ్మిన వారి సమ్మతి కూడా కావాలనే నిబంధన ఉండేదని, కానీ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అమ్మిన వారి సమ్మతి అవసరం లేకుండా నిబంధనలు మార్చామన్నారు. ఇప్పటికే ఐదున్నర లక్షల దరఖాస్తులను గుర్తించి నోటీసులు ఇచ్చామని, మిగిలిన వాటికి మరో 15 రోజుల్లో నోటీసుల ప్రక్రియ పూర్తవుతుందని, చట్టప్రకారం 30 రోజుల నోటీసు గడువు తర్వాత అర్హులైన అన్ని సాదాబైనామాలను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.



### - ఆధునిక డిజిటల్ సర్వే సాగులో ఉన్న వారికే భూమి పట్టాలు

తరతరాలుగా భూమి సాగులో ఉన్నా పట్టా పుస్తకాలు రావట్లేదని ఆవేదన చెందుతున్న రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి ఆధునిక భూ సర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం (కాకరవాయి) గ్రామంలో ఇప్పటికే ఈ సర్వే విజయవంతంగా పూర్తయిందన్నారు. క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న వారికే పట్టా పుస్తకాలు ఇస్తూ, లేని వారివి రద్దు చేసే చట్టాన్ని తెచ్చామని, ప్రజా దర్బార్‌లో వచ్చిన 4,300 భూ సమస్యల దరఖాస్తుల్లో దాదాపు 2,300 అప్లికేషన్లను ప్రత్యేక కార్యాచరణ ద్వారా త్వరలోనే పరిష్కరించబోతున్నామని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ అవసరాల కోసం కొంత భూమి సేకరిస్తే ఆ సర్వే నెంబర్ మొత్తం నిషేధిత జాబితాలో పెట్టే పాత విధానాన్ని సవరించి, పట్టా భూములను ఆ నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియను దాదాపు పూర్తి చేశామన్నారు.

### - నిర్ణీత కాలపరిమితిలోగా గృహాలు, ఇళ్ల స్థలాల కేటాయింపు

ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి అధికారుల యంత్రాంగాన్ని విభజించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కనీసం 45 రోజుల సమయం పడుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన వారి దరఖాస్తులను విడతలవారీగా అందజేస్తామని, అలాగే ఇళ్ల స్థలాల కోసం 1,500 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇళ్ల స్థలాల కోసం సేకరించిన భూములను గుర్తించాలని అధికారులను ఆదేశించామని, ఎక్కడైతే నివాసానికి యోగ్యమైన ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో వాటిని సేకరించ...

## దెండుకూరు "ఆరోగ్య సిబ్బంది" బదిలీ










మధిర, నేటి శుభోదయ ::: సుదీర్ఘకాలంగా తెలంగాణ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ తరుపున ఖమ్మంజిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరుపున మధిర మండలం పీహెచ్ సీ దెండుకూరు పరిధిలో పని చేసే పలువురు సూపర్ వైజర్ నర్సింగ్ ఆఫీసర్ సిబ్బంది ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన జనరల్ బదిలీలలో పీహెచ్ సీ ఆరోగ్య సిబ్బంది రిలీవ్ అయి, జాయిన్ ఐనారు. వీరిలో ప్రముఖ ఆశ మిత్ర సంఘ సేవకుడు లంకా కొండయ్య పీహెచ్ సీ దెండుకూరు హెల్త్ సూపర్ వైజర్ గా విధులు నిర్వర్తిస్తూ భార్య భర్తల జీవో మీద పీహెచ్ సీ బనిగండ్లపాడుకు, మధిర సెక్టర్ సూపర్ వైజర్ గా పని చేసే సీనియర్ హెల్త్ సూపర్ వైజర్ ఆర్ వి సుబ్బలక్ష్మి ని మంచుకొండ పీహెచ్ సీ కీ బదిలీ చేశారు. అదే విధంగా మరో నలుగురు నర్సింగ్ ఆఫీసర్ (సీనియర్ స్టాఫ్ నర్సు) అయిన రజిని దెందుకూరు పిహెచ్సి నుండి మాటూరు పేట పీహెచ్ సీ కీ, అనూష ను దెందుకురు పిహెచ్సి నుండి బనిగండ్లపాడు పిహెచ్ సి కు, టీ అరుణ కుమారి దెందుకు రు పిహెచ్సి నుండి మధిర కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు, సృజనను దెందుకూరు పిహెచ్సి నుండి లంకా సాగర్ పీహెచ్ సీ కీ బదిలీ చేయటం జరిగింది.ఈ సిబ్బందికి పీహెచ్ సీ వైద్యులు డాక్టర్ పృథ్వీ రాజ్, సిహెచ్ఒ వి వెంకటేశ్వర్లు, హెచ్ఇఓ గోవింద్, ల్యాబ్ టెక్నిషియన్ శ్రీనివాస్ మిగతా పారా మెడికల్ సిబ్బంది హృదయ పూర్వక అభినందనలు తెలియజేసారు. ఈ బదిలీలు కమిషనర్ అఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ అఫ్ హెల్త్ పరిధిలో పూర్తి పారదర్శకముగా ఆన్ లైన్ వెబ్ ఆప్షన్ ద్వారా నిర్వహించిడం జరిగిందని ఆరోగ్య అదికారులు తెలియజేసారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**-రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**-గ్రామ సర్పంచ్ వట్టేల నిర్మల శ్రీశైలం యాదవ్**

**-భూమి లేని నిరుపేదలు మరణిస్తే,వారి దహన,సంస్కారాలకు సహకరిస్తా! సర్పంచ్**



నేటిశుభోదయ: తలకొండపల్లి:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీకి చెందిన ఆమ్లెట్ విలేజ్ సంఘాయిపల్లి గ్రామంలో పెరుమల్ల తిరుపతి అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి ఆకస్మాత్తుగా మరణించడం జరిగింది.గ్రామ బిఆర్ఎస్ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మరియు గ్రామ సర్పంచ్ వట్టేల నిర్మల శ్రీశైలం యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. మృతుని దహన సంస్కారాలు నిమిత్తం తక్షణ సహాయంగా ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 3,000 రూపాయలు అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ 2,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ... సంఘయిపల్లి లో గ్రామంలో భూమి లేని నిరుపేదలు మరణిస్తే,వారి దహన,సంస్కారాలు, ఇబ్బందులు ఏర్పడితే, నా సొంత భూమిలో స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టేలా నిర్మల శ్రీశైలం యాదవ్ తోపాటు వార్డు సభ్యులు నరేష్ నాయకులు మాజీ వార్డ్ సభ్యులు తిరుపతయ్య వేదం ఉదయ్, చిల్కం శేఖర్ ,పబ్బ సంపత్,శ్రీశైలం,రాజు,ఆంజనేయులు, కుమార్ ,రొయ్యల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన సమ్మర్ క్యాంప్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లమడుగులో డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24 నుండి నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ఫుట్ బాల్ , కబడ్డీ జూన్ 9 మంగళవారం తో ముగిసిందని క్యాంప్ ఇంచార్జెస్ బియ్యని కృష్ణయ్య ,చిలువేరు పూజిత ఒక ప్రకటనలో తెలియజేశారు . ముగింపు కార్యక్రమంలో కే సాంబమూర్తి ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేణి క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందజేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 45 రోజులుగా ఫుట్ బాల్ , కబడ్డీ క్రీడల్లో శిక్షణ పొందిన మీరు రానున్న కాలంలో జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని చదువులో ముందుండాలని అలాగే సెలవుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చిన కృష్ణయ్య పూజితలను ప్రత్యేకంగా అభినందించారు.



## ఖమ్మం ఘటనపై మాజీ ఎంపీ నామ ఆగ్రహం

### నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ ఘటనపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికపై అత్యాచారం చేసి భవనం పై నుంచి తోసేయడం అమానుషమని ఖండించారు. చిన్నారులపై ఇలాంటి పైశాచిక దాడులు సభ్యసమాజం తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరిపించి అత్యంత కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలిచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నేరస్తుల గుండెల్లో భయం పుట్టేలా ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## 14న హనుమాన్ చాలీసా పారాయణం

### నాగసాయి14 గంటల ఏకగళ విన్యాసం- ప్రపంచ రికార్డ్ సాధనకై దీర్ఘ గానాలాపన



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: ఎన్ ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్స్, నాగసాయి భజన బృందం ఆధ్వర్యంలో ఈ నెల 14 న ఖమ్మం ఎన్ఎస్‌పీ రామగిరి రామాలయం మందిరంలో అఖండ సుందర హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించబడుతుందని భక్తిగీతాల గాయకుడు దాయల నాగసాయి తెలిపారు.ఆదివారం ఉదయం 6.45 నుంచి రాత్రి 8.45 వరకు 14 గంటలపాటు నాగసాయిచే భక్తిగీతాలతో కూడిన నిర్విరామ ఏకగళ విన్యాసం జరుగుతుందని, గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం,విశ్వం వరల్డ్ రికార్డ్స్, ఆక్సిజన్ బుక్ ఆఫ్ నేషనల్ వంటి రెండు అంతర్జాతీయ, ఒక జాతీయ రికార్డ్ నెలకొల్పడమే లక్ష్యంగా ఈ దీర్ఘ గానాలాపన చేపట్టడం జరిగిందని వివరించారు.

- అప్పుడు 12 గంటలు, ఇప్పుడు 14 గంటలు అపరమేంద్ర మణికంఠ భజన బృందం ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 29 న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం వేదికగా నిర్వహించిన అఖండ భజన గీతామృతంలో నాగసాయి ఏకంగా 12 గంటలపాటు నిర్విరామంగా భక్తిగీతాలు ఆలపించారు.మొత్తం150 గీతాలను పాడగా అందులో 70 పాటలు ఆయన స్వీయ రచనలు కావడం విశేషం.దీంతో నాటి జీనియస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్,వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులను సొంతం చేసుకున్నారు. ఆ ఉత్సాహంతోనే నేడు 14 గంటలపాటు దీర్ఘ గానాలాపన చేసి రెండు ప్రపంచ ఒక జాతీయ రికార్డుకు సమాయత్తమైన నాగసాయి కఠోర దీక్ష బూనారు.ం

## వెల్లాల్ ట్రాన్స్‌ఫార్మర్ ల సమస్య పై పట్టించుకోని అధికారులు!

### -విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం! ట్రాన్స్‌ఫార్మర్ ల దిమ్మెల సమస్య ను పరిష్కరించాలి!

### సర్పంచ్ డిమాండ్! -వెల్లాల్ సర్పంచ్ వానరాసి రాములమ్మ



నేటిశుభోదయ:తలకొండపల్లి ,వెల్లాల్ గ్రామం లో పట్టించుకోని విద్యుత్ అధికారులు!...రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్లాల్ గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర గ్రామపంచాయతీ సిబ్బందితో ముండ్ల పొదలు,పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయిస్తున్న సర్పంచ్ వానరాసి రాములమ్మ, కొడుకు వెంకటేష్, మాట్లాడుతూ..వెల్లాల్ గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న దిమ్మె పగుళ్లు వచ్చి కూలిపోయే స్థితిలో ఉండి ఇది ప్రధాన రహదారి కి దగ్గరగా ఉండి వచ్చి పోయే దారిలో జంతువులు,వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయని,14 వార్డు బీసీ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె కిందికి ఉండని ఆ దిమ్మె పైకి మార్చాలి అని ఎన్నిసార్లు తలకొండపల్లి ఏఈ కి,,లైన్‌మెన్ కు తెలుపగా వాళ్ళు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు.దీనితో గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ సిబ్బందితో పనులు చేయించడం జరిగిందని తెలిపారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి శాశ్వతంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్య ను పరిష్కరించాలని కోరడం జరిగింది,

## వికారాబాద్లో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్



వికారాబాద్ 9జూన్ నేటి శుభోదయ :తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మార్క్‌ఫెడ్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వికారాబాద్ ఏఎంసీ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వర్తకులతో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చాపల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం రైతులకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. జొన్నలకు క్వింటాలుకు రూ.3,699 మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని కోరారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయ ఉత్పత్తులకు సరైన ధర లభించేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. జొన్నలు సాగు చేసిన రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు వచ్చి తమ పంటను విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మల్లేశం, డైరెక్టర్లు రమేష్ నాయక్, పాపిరెడ్డి, పాండురంగారెడ్డి, ప్రభాకర్, విజేందర్ రెడ్డి, డీసీఎంఎస్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వికారాబాద్ పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహణ



వికారాబాద్ జూన్ 9నేటి శుభోదయ:వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య అధ్యక్షతన వికారాబాద్ పురపాలక సంఘం సాధారణ సర్వసభ్య సమావేశం పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని చైర్‌పర్సన్ సూచించారు. పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి, కమిషనర్ విక్రం సింహా రెడ్డి, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. పట్టణ సమగ్రాభివృద్ధికి అవసరమైన చర్యలపై సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.



## జగదీశ్వర్ గౌడ్ అద్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి ర్యాలీ

### పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు..



మియాపూర్ నేటి శుభోదయ .. జూన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మియాపూర్ చౌరస్తా వద్ద నిర్వహించిన మహా బహిరంగ సభలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన భారీ అభివృద్ధి ర్యాలీలో మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ తమ టీమ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆల్విన్ క్రాస్ రోడ్స్‌లోని విజేత నుంచి సభా ప్రాంగణం వరకు సాగిన ఈ భారీ ర్యాలీ ప్రజల ఆకాంక్షలకు, శేరిలింగంపల్లి అభివృద్ధిపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు మాస్కులు ధరించి, అభివృద్ధి సందేశాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ భవిష్యత్ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే సుమారు రూ.2,000 కోట్లకు పైగా విలువైన పలు ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరగడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ప్రధానంగా మియాపూర్ ఫ్లైఓవర్, లింగంపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబీ), గచ్చిబౌలి ఐ ఐ టి జంక్షన్ ఫ్లైఓవర్, ఖాజాగూడ జంక్షన్ ఫ్లైఓవర్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, కోర్ అర్బన్ స్కూల్స్ వంటి కీలక ప్రాజెక్టులు శేరిలింగంపల్లి అభివృద్ధికి కొత్త ఊపునిచ్చేలా రూపుదిద్దుకోనున్నాయి. ఈ ప్రాజెక్టులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాల విస్తరణకు దోహదపడనున్నాయి. ప్రజా సంక్షేమం, నాణ్యమైన విద్య, ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వంలో ముందుకు సాగుతుండగా, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా పురోగమిస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ మహా అభివృద్ధి సభ, ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల భాగస్వామ్యం, నాయకత్వం యొక్క సంకల్పం, ప్రభుత్వ అభివృద్ధి దృక్పథం కలిసిన ఈ కార్యక్రమం శేరిలింగంపల్లి అభివృద్ధి చరిత్రలో మరో మైలురాయిగా నిలిచిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## జగదీశ్వర్ గౌడ్ అద్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి ర్యాలీ

### పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు..




మియాపూర్ నేటి శుభోదయ .. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మియాపూర్ చౌరస్తా వద్ద నిర్వహించిన మహా బహిరంగ సభలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన భారీ అభివృద్ధి ర్యాలీలో మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ తమ టీమ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆల్విన్ క్రాస్ రోడ్స్‌లోని విజేత నుంచి సభా ప్రాంగణం వరకు సాగిన ఈ భారీ ర్యాలీ ప్రజల ఆకాంక్షలకు, శేరిలింగంపల్లి అభివృద్ధిపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు మాస్కులు ధరించి, అభివృద్ధి సందేశాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ భవిష్యత్ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే సుమారు రూ.2,000 కోట్లకు పైగా విలువైన పలు ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరగడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ప్రధానంగా మియాపూర్ ఫ్లైఓవర్, లింగంపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబీ), గచ్చిబౌలి ఐ ఐ టి జంక్షన్ ఫ్లైఓవర్, ఖాజాగూడ జంక్షన్ ఫ్లైఓవర్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, కోర్ అర్బన్ స్కూల్స్ వంటి కీలక ప్రాజెక్టులు శేరిలింగంపల్లి అభివృద్ధికి కొత్త ఊపునిచ్చేలా రూపుదిద్దుకోనున్నాయి. ఈ ప్రాజెక్టులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాల విస్తరణకు దోహదపడనున్నాయి. ప్రజా సంక్షేమం, నాణ్యమైన విద్య, ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వంలో ముందుకు సాగుతుండగా, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా పురోగమిస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ మహా అభివృద్ధి సభ, ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల భాగస్వామ్యం, నాయకత్వం యొక్క సంకల్పం, ప్రభుత్వ అభివృద్ధి దృక్పథం కలిసిన ఈ కార్యక్రమం శేరిలింగంపల్లి అభివృద్ధి చరిత్రలో మరో మైలురాయిగా నిలిచిందని నాయకులు అభిప్రాయపడ్డారు.ం

## ముందు పాపను కాపాడుకుందాం, నేనున్నా

### – ఖమ్మం ఘోరంపై మంత్రి పొంగులేటి తీవ్ర ఆవేదన

### – బాధితురాలికి 'నిమ్స్'లో అత్యున్నత వైద్యం, నిందితుడికి కఠిన శిక్ష తప్పదు



ఖమ్మం, నేటి శుభోదయ :: ఖమ్మం నగరంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్యాయత్నం ఘటనపై తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఆ కఠినాత్ముడిని చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. తల్లంపాడు గ్రామానికి చెందిన రేగళ్ల రమేశ్ కుమార్తెపై జరిగిన ఈ ఘాతుకం తనను తీవ్రంగా కలచివేసిందని, నిందితుడిపై తక్షణమే కఠిన చట్టాల కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు.

– బాధితులకు పూర్తి అండ విషయం తెలిసిన వెంటనే మంత్రి పొంగులేటి బాధిత బాలిక తండ్రితో, స్థానిక సర్పంచ్‌తో ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. "ముందు మన పాప ప్రాణాలను కాపాడుకుందాం, అధైర్యపడకండి. నేనున్నా" అని ధైర్యం చెప్పారు. బాలికకు అత్యున్నత వైద్యం అందించడం కోసం తక్షణమే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పాప వైద్య ఖర్చులన్నింటినీ తానే భరిస్తానని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి పొంగులేటి భరోసానిచ్చారు.

## జిల్లాలో తొలకరి జల్లులు- రైతన్నల ముఖాల్లో ఆనందాలు

### – సాగుకు అనుకూలంగా మారిన వ్యవసాయ భూములు– మృగశిర కార్తె రోజునే పలకరించిన వర్షాలు– ఏరువాకకు సిద్ధమైన అన్నదాతలు

### – విత్తనాలు, ఎరువులతో సన్నద్ధమవుతున్న రైతాంగం



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లావ్యాప్తంగా ఆది, సోమ వారాలలో కురిసిన తొలకరి జల్లులు రైతాంగంలో కొత్త ఆశలను చిగురింపజేశాయి. మృగశిర కార్తె ప్రారంభమైన రోజునే వర్షాలు కురవడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండుతున్న ఎండలతో బీటలు వారిన వ్యవసాయ భూములు తాజాగా కురిసిన వర్షాలతో తడిసి వ్యవసాయానికి అరువుగా మారాయి. దీంతో ఖరీఫ్ సీజన్ సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడింది. ప్రతి ఏడాది మృగశిర కార్తెతో పాటు వచ్చే వర్షాల కోసం రైతులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఈసారి కూడా కార్తె ప్రారంభమైన రోజునే వానలు కురవడంతో మంచి శకునంగా భావిస్తున్నారు. రెండు రోజులుగా అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురవడంతో పొలాల్లో తేమ శాతం పెరిగి దుక్కులు, విత్తనాల పనులకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. జిల్లాలో వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, సోయాబీన్ తదితర పంటల సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లలో నిమగ్నమయ్యారు. కొన్ని ప్రాంతాల్లో ట్రాక్టర్లతో పొలాలను దున్నుతూ ఏరువాక పనులకు శ్రీకారం చుడుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో రైతులు విత్తనాలను సిద్ధం చేసుకుని తొలి వర్షాలను సద్వినియోగం చేసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వేసవి తీవ్రత కారణంగా ఎండిపోయిన చెరువులు, కుంటలు, వాగులు, బోర్లలో నీటి మట్టాలు క్రమంగా మెరుగుపడతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది. రానున్న రోజుల్లో మరిన్ని వర్షాలు కురిస్తే భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయానికి మరింత మేలు జరుగుతుందని రైతులు చెబుతున్నారు.గత కొన్నేళ్లుగా వర్షాభావ పరిస్థితులు, పెరిగిన సాగు ఖర్చులు, దిగుబడుల్లో అనిశ్చితి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగానికి ఈ తొలకరి జల్లులు కొత్త ఉత్సాహాన్ని నింపాయి. వర్షాలు సకాలంలో కురిస్తే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగా ఉండే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఇదిలా ఉండగా, వర్షాల ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో సందడి నెలకొంది. వ్యవసాయ పనులతో పొలాలు కళకళలాడుతుండగా రైతన్నల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయి. మృగశిర కార్తెతో ప్రారంభమైన తొలకరి జల్లులు జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు శుభసూచకంగా మారి అన్నదాతల్లో కొత్త ఆశలను నింపాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కల నెరవేరిన వేళ- ఆధ్యాత్మికతలో తుమ్మల మార్క్

### భద్రాద్రిలో రామయ్య దేవాలయ పునర్నిర్మాణం, ఖమ్మంలో టీటీడీ టెంపుల్ కి శ్రీకారం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని తలపించేలా ఆ కలియుగ దైవం వేంకటేశ్వరుడుని ఖమ్మంలో కొలువుదీర్చడం సాధారణ విషయమా.? ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ ఖమ్మంలో టీటీడీ దేవాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావుకు ఖమ్మం పౌరసమితి పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తుమ్మల స్వగ్రామమైన గండుగులపల్లికి ఖమ్మం పౌర సమితి అధ్యక్షుడు, మహాత్మా గాంధీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో వెళ్లిన బృందం మంత్రి తుమ్మలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఖమ్మం అల్లీపురంలో తిరుమల తిరుపతి దేవస్థాన ఆలయ నిర్మాణానికి 20 ఎకరాల భూమిని కేటాయించి ఆ కలియుగ వెంకటేశ్వరుడిని ఖమ్మంలో ప్రతిష్టింపజేయడంలో కృతకృత్యులైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల పేరు ప్రతిష్టలు ఈ జిల్లా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖితమవుతాయని ఈ సందర్భంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు. భద్రాద్రి జిల్లా విడిపోయి ఎంతో చరిత్రాత్మక నేపథ్యం కలిగిన శ్రీ సీతారాముల దేవస్థానం ఖమ్మానికి దూరమైన నేపథ్యంలో చెప్పుకోదగిన దేవస్థానం జిల్లాలో లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈక్రమంలో మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ తీసుకుని తిరుపతిలో కలియుగ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని తలపించేలా ఖమ్మం నగరంలో ఆ శ్రీనివాసుడి టెంపుల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం గొప్ప పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. దీంతో ఖమ్మం నగరం ఆధ్యాత్మిక శోభను సంతరించు కుంటుందని అభిలషించారు. తుమ్మల సారథ్యంలోనే భద్రాద్రిలో రామయ్య దేవాలయ పునర్నిర్మాణం ప్రారంభం అవ్వడం, ఖమ్మంలో కలియుగ దైవం వేంకటేశ్వరుడుని కొలువుదీర్చుకోవడం శుభ పరిణామం అన్నారు. తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన దేవాలయాన్ని ఖమ్మం నగరంలో నిర్మించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి 20 ఎకరాల భూమిని మంజూరు చేయించి తిరుమల తిరుపతి దేవస్థాన కమిటీకి అప్పగించిన ఘనతను మంత్రి తుమ్మల అందిపుచ్చుకున్నారని కొనియాడారు. ఆ తిరుమల తిరుపతి వేంకటేశుని కృపా కటాక్షాలు మంత్రి తుమ్మలకు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలతో ఆయన నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. అలాగే రఘునాథపాలెంలో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి భూమి కేటాయించి లక్షలాది మంది పేద పిల్లలకు నిత్యాన్నదాన పథకానికి శ్రీకారం చుడుతున్న తుమ్మల పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పౌరసమితి పాలకవర్గ సభ్యులు గోళ్ల రాధాకృష్ణమూర్తి, మాశెట్టి వరప్రసాద్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రరావు, కార్యవర్గ సభ్యులు పాల్వాయి వేంకటేశ్వరరావు, చారుగుండ్ల లక్ష్మి నరసింహ మూర్తి, పాల్వాయి సీతయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, కార్యదర్శి పెండ్యాల విజయ భాస్కర్, పొలిటికల్ కమిటీ వైస్ చైర్మన్ నూకల శ్రీనివాస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య నాయకులు వజనేపల్లి చక్రధర్ తో పాటు ప్రముఖులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీపై మంత్రి పొంగులేటి హామీ

### టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై స్పందించిన మంత్రి- కలెక్టర్, డీఈవోలకు సూచిస్తానని వెల్లడి



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ – హెచ్ – 2843) ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 % ఫీజు రాయితీ కల్పించాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ స్థానిక ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం వినతిపత్రం సమర్పించింది. దీనిపై స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్, డీఈవోలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రాన్ని కలెక్టర్ కు పంపాల్సిందిగా తన వ్యక్తిగత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలు, మధ్యతరగతి వర్గానికి చెందినవారని, చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రంలో పేర్కొంది. అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు కాబట్టి వారిని అవకాశం ఉన్న మేరకు ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉన్నదని జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు సామాన్యునికి అందుబాటులో లేవని అన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు తమ పిల్లలను చదివించుకోవటం భారం అవుతోందని పేర్కొన్నారు . ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో సెక్షన్ కు నలుగురు చొప్పున పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించాలనే నిబంధన ఉన్నా ఏ ఒక్కచోటా ఇదీ సక్రమంగా అమలు అవుతున్న దాఖలాలు లేవన్నారు. పేద, మధ్యతరగతి వర్గానికి చెందిన జర్నలిస్టుల పిల్లల విషయంలోనైనా ఇదీ అమలయ్యేలా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రతీ ప్రైవేటు, కార్పొరేటు పాఠశాల, కళాశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చేలా... సమాచార శాఖ మంత్రిగా ప్రభుత్వం తరఫున ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరడంతో ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రభుత్వం నుంచి తగు ఆదేశాలు జారీ చేయిస్తానని మంత్రి స్పష్టతనిచ్చారు. మంత్రికి వినతిపత్రం సమర్పించిన వారిలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు మారెడ్డి నాగేందర్ రెడ్డి, మధుశ్రీ, జానీపాష, యాకేష్, గణేష్, పెండ్ర అంజయ్య, కొమిరె నాగేశ్వరరావు, అర్షద్, ఫయాజ్, యాకూబ్ పాష, శరత్, యూసుఫ్, యాస లక్ష్మారెడ్డి, డి. రవికుమార్, కొరకొప్పుల రాంబాబు, కరణబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసు నిందితునికి తాజా మాజీ కార్పొరేటర్ల బాసట

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో తీవ్ర సంచలనం కలిగించిన పోక్సో కేసులో నిందితుడైన వ్యక్తికి ముగ్గురు తాజా మాజీ కార్పొరేటర్లు అండగా నిలిచేందుకు విఫల యత్నం చేశారనే ప్రచారం వ్యాప్తిలోకి వచ్చింది. ఈ వార్త ఖమ్మం నగరంలో దావానలంలా తెలియడంతో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. ఇలాంటి నరరూప రాక్షసుడికి ఎలా మద్దతు ఇస్తారు అని గుసగుసలు వినిపిస్తున్నాయి. పన్నెండేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడి, మూడంతస్తుల భవనం పైనుంచి ఆమెను తోసేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై ఖమ్మం టూ టౌన్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో నిందితున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం అందుకున్న ముగ్గురు మాజీ కార్పొరేటర్లు అతన్ని విడిపించేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది.అయితే కేసు, దాని తీవ్రత నేపథ్యంలో ఈ ముగ్గురు మాజీ కార్పొరేటర్ల యత్నం పోలీసుల ముందు సఫలం కాలేదని సమాచారం.

## వైరా గాంధీ చౌక్ ను సుందరవనంగా తీర్చిదిద్దుతాం

**మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ - ఫలించిన కౌన్సిలర్ మాదినేని సునీత కృషి ఫలితం - గాంధీ విగ్రహం ప్రాంగణంలో పనులు ప్రారంభం**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఉన్న గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం ప్రాంగణం రూపురేఖలు మారిపోతున్నాయి. వైరా ఎస్సై పుష్పాల రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మున్సిపల్ కౌన్సిలర్ మాదినేని సునీతఅద్వర్యంలో గాంధీ విగ్రహం ప్రాంగణం కి సంబంధించి మంగళవారం మట్టి తో ప్రాంగణం మొత్తం నింపివేశారు .వైరా ఎస్సై పుష్పాల రామారావు ప్రత్యేక శ్రద్ధతో గాంధీ విగ్రహం వద్ద ఏర్పాట్లు చేసేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ తో కలిసి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం పూర్తిస్థాయిలో ఒక మోడల్ గార్డెన్ గా తయారుచేసి గేట్లు పెట్టి ఆహ్లాదకరమైన వాతావరణ అందించడమే ధ్యేయంగా చేయడం జరుగుతుందన్నారు. గాంధీ విగ్రహ అభివృద్ధి కౌన్సిలర్ మాదినేని సునీత విజ్ఞప్తి మేరకు వైరాలో సుందర వనంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా గాంధీ విగ్రహం ప్రాంగణం ముస్తాబు చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం రామచంద్రరావు,కాంగ్రెస్ హెల్త్ అండ్ మెడికల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ,మాదినేని దుర్గాప్రసాద్, మిట్టపల్లి కిరణ్ కొల్ల రాంబాబుతదితరులు పాల్గొన్నారు

### అంబికా ఇండస్ట్రీస్ కాలుష్యంతో
## మల్లాపూర్ ప్రజలకు నరకయాతన

**విషవాయువులు, రసాయన వ్యర్థాలతో ఆరోగ్య సమస్యలు.ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు.తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలికి స్థానికుడి ఫిర్యాదు.**

మల్కాజిగిరి , జూన్ 9(నేటి శుభోదయ): మల్లాపూర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలోని అంబికా ఇండస్ట్రీస్ నుంచి వెలువడుతున్న కాలుష్యంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమ నుంచి ఎలాంటి సమర్థవంతమైన శుద్ధి ప్రక్రియ లేకుండానే ప్రమాదకర రసాయన వ్యర్థాలు, విషపూరిత వాయువులు విడుదల అవుతున్నాయని ఆరోపిస్తూ స్థానిక నివాసి జి. శివ తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్పీసీబీ) సభ్య కార్యదర్శికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.మల్లాపూర్ ఐపీలోని ప్లాట్ నెం.165, రోడ్ నెం.24లో ఉన్న అంబికా ఇండస్ట్రీస్ కార్యకలాపాల కారణంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసిస్తున్న వందలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న ఘాటైన దుర్వాసన కారణంగా ప్రజలు ఇళ్లలో కూడా ప్రశాంతంగా ఉండలేని పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు.పెరుగుతున్న ఆరోగ్య సమస్యలుపరిశ్రమ నుంచి వస్తున్న రసాయన వాసనల ప్రభావంతో చిన్నారులు, వృద్ధులు, మహిళలు ఎక్కువగా ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలు, నిరంతర దగ్గు, ఆస్తమా, కళ్లలో మంటలు, చర్మ వ్యాధులు వంటి సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని తెలిపారు. రాత్రి వేళల్లో కాలుష్యం మరింత అధికంగా ఉండటంతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నట్లు పేర్కొన్నారు.పలుమార్లు ఫిర్యాదులు.. అయినా చర్యలు శూన్యంకాలుష్య సమస్యపై స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే విధంగా పరిశ్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.తక్షణ తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలిఅంబికా ఇండస్ట్రీస్‌లో కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్న అంశంపై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రత్యేక బృందంతో సమగ్ర తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. పరిశ్రమ నుంచి వెలువడుతున్న వ్యర్థాలు, వాయు ఉద్గారాలపై శాస్త్రీయ పరీక్షలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.పరిశ్రమల అభివృద్ధి పేరుతో ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టకూడదని, కాలుష్య నియంత్రణ చట్టాలను కచ్చితంగా అమలు చేసి మల్లాపూర్ ప్రజలకు ఉపశమనం కల్పించాలని స్థానికులు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## స్కూల్ బస్సులు , ప్రైవేట్ బస్సుల ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలి

**- జిల్లా రవాణా శాఖ అధికారి జేఎన్ శ్రీనివాస్ కి వినతిపత్రం**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో నడుస్తున్న స్కూల్ బస్సులు, ప్రైవేట్ బస్సులను



పూర్తిస్థాయిలో తనిఖీ చేసి , భద్రతా ప్రమాణాలు పాటిస్తున్న వాహనాలకు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ - సీఐటీయూ) ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షుడు వై విక్రమ్ , కార్యదర్శి జిల్లా ఉపేందర్ లు ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ఫోర్ట్ వర్కర్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీవో జిల్లా కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి జేఎన్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో విద్యార్థులు మరియు సాధారణ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని స్కూల్ బస్సులు , ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించాలని కోరారు . వాహనాల బ్రేకులు , టైర్లు , అత్యవసర ద్వారాలు , ఫస్ట్ ఎయిడ్ బాక్స్ , ఫైర్ ఎక్స్టింగ్విషర్ , బీమా పత్రాలు , అనుమతులు మరియు ఇతర భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన వాహనాలకు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు . ప్రమాదాలు జరగకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలి అని కోరారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జరుపుల ప్రమీల , మధు , టి. రాంబాబు లు పాల్గొన్నారు . అలాగే యూనియన్ నాయకులు ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ - సీఐటీయూ ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల యూనియన్ జిల్లా నాయి

# ఖమ్మంలో మైనర్ బాలికపై అమానుషం

**- నిందితుడిని బహిరంగంగా ఎన్‌కౌంటర్ చేయాలి**

**బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం రాపర్తి నగర్‌లోని జీ ప్రైడ్ అపార్ట్‌మెంట్‌లో 12 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ అత్యాచారం, హత్యాయత్నం ఘటనను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించింది. మంగళవారం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని, ఆమె తల్లిదండ్రులను బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పరామర్శించారు. ఈ హృదయ విదారక ఘటనపై ఆయన తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అపార్ట్‌మెంట్‌లో రెండో అంతస్తులో నివాసం ఉంటున్న 42 ఏళ్ల మహ్మద్ గౌస్ పాషా అనే మృగాడు 12 సంవత్సరాల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడని తెలిపారు. బాలిక ప్రతిఘటించడంతో కిరాతకంగా అపార్ట్‌మెంట్ పైనుంచి కిందకు తోసేశాడని, దీంతో ఆ పసిపాప రెండు చేతులు, వెన్నెముక విరిగిపోయి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి ఘాతుకానికి పాల్పడిన నిందితుడిపై పోలీసులు కేవలం పోక్సో కేసు మాత్రమే నమోదు చేసి, అతనికి రక్షణ కల్పిస్తున్నారని కోటేశ్వరరావు తీవ్రస్థాయిలో ఆరోపించారు.ఇలాంటి మృగాలకు, మూర్ఖులకు చట్టపరమైన సాధారణ శిక్షలు ఏమాత్రం సరిపోవని, నిందితుడిని తక్షణమే బహిరంగంగా ఎన్‌కౌంటర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్ లాంటి కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటి అకృత్యాలకు పాల్పడేవారి వెన్నులో వణుకు పుడుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ చిన్నారికి మెరుగైన, అత్యవసర వైద్యం అందించడం కోసం తక్షణమే ఆమెను హైదరాబాద్‌కు తరలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి బీజేపీ సంపూర్ణ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఆయన భరోసా ఇచ్చారు.ఖమ్మం జిల్లాలో హిందూ మైనర్ బాలికలకు రక్షణ కరువైందని కోటేశ్వరరావు మండిపడ్డారు. పథకం ప్రకారం లవ్ జిహాద్ పేరుతో ట్రాప్ చేయడం, దాడులకు పాల్పడటం వంటి ఘటనలు జిల్లాలో సర్వసాధారణంగా మారిపోయాయని ఆయన ఆరోపించారు. గతంలో బోనకల్లు, అలాగే ఓ మదర్సా సమీపంలో జరిగిన ఇలాంటి దారుణాలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయా ఘటనల్లో దోషులకు సరైన శిక్షలు పడకపోవడం, కేసులను కప్పిపుచ్చే ప్రయత్నాలు జరగడం వల్లే నేరస్థులు రెచ్చిపోతున్నారని విమర్శించారు.హిందూ బాలికలు, మహిళల పట్ల దాడులు పునరావృతమైతే ఇకపై ఏమాత్రం చూస్తూ ఊరుకోమని, అలాంటి మృగాలను నడిరోడ్డుపై ఉరికిచ్చి కొడతామని ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఏ ఆడబిడ్డకు కూడా ఇలాంటి గతి పట్టకూడదని ఆయన ఆకాంక్షించారు. దీనికితోడు నగరంలో గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, వాడకం విచ్చలవిడిగా పెరుగుతున్నాయని, నేరాలు పెరగడానికి ఇవి కూడా కారణమవుతున్నాయని పేర్కొన్నారు. పోలీసులు తక్షణమే స్పందించి ఈ మాదకద్రవ్యాల సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ఆయన డిమాండ్ చేశారు. నెల్లూరి వెంట జిల్లా ఉపాధ్యక్షులు నకరికంటి వీరభద్రం, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పమ్మి అనిత, మంద సరస్వతి, శ్రీరామనని మణి, పని కుమారి, నాగమణి, స్వర్ణ, మీడియా కన్వీనర్ నెల్లూరి బెనర్జీ, జిల్లా కోశాధికారి కొణతం లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, నలమాస్ శ్రీను, శాసనాల సాయిరాం, వాకగాని రామకృష్ణ, గోనెల శివ తదితరులు ఉన్నారు.



## మైనర్ బాలిక ఘటన నిందితుడిని ఉరి తీయాలి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఖమ్మం లో మైనర్ బాలిక పై దారుణంకు పాల్పడ్డ నిందుతుడిని బహిరంగంగా ఉరి తీయాలని నేలకొండపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఖమ్మం నడిబొడ్డులో దారుణం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్మార్గుడు ను పోక్సో కేసు కాకుండా:... వెంటనే ఉరి తీయాలని కోరారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాణపాయ స్థితిలో ఉన్న చిన్నారి కి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆ కుటుంబం కు న్యాయ జరగకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బాలికలకు రక్షణ లేకుండా పోయిందని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లేబోయిన గోవిందరావు, బాజా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖధికారిని కలిసి వినతి పత్రం ఇచ్చిన

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హెచ్ - 2843 జిల్లా యూనియన్ నాయకులు**

**- జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి కందుల రవిబాబుని మంగళవారం కలిసి వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా యూనియన్ నాయకులు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 2026-27 సంవత్సరాలకు ఫీజుల్లో 50 శాతం రాయితీ గురించి, మన జిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టుల పిల్లలకు ప్రతి విద్యా సంవత్సరం ప్రైవేట్ కళాశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తున్నందుకు తమరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ప్రస్తుతం మన జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు 50 శాతం జర్నలిస్టులు వేతనాలు లేక నెలవారీ ఆదాయం లేక తమ పిల్లలను చదివించుకోలేక, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు ఫీజులు కట్టలేక పోతున్నారు. కావున తమరు జర్నలిస్టుల పిల్లలకు 2026-27 విద్యా సంవత్సరాల్లో ప్రతి ప్రైవేట్ కళాశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని వారి దృష్టికి తీసుకువెళ్లగా జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక రాయితీ అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. దయచేసి మాయొక్క విజ్ఞప్తిని మన్నించి 2026-27 విద్యా సంవత్సరంలకి జర్నలిస్టుల పిల్లలకు50 శాతం ఫీజు రాయితీ అమలయ్యే విధంగా జీవో, సర్క్యులర్ జారీ చేయాలని కోరినందుకుగాను వెంటనే డిఐఈఓ రవి బాబు స్పందించి 50 శాతం రాయితీ సర్కులేషన్ వెంటనే ఇవ్వడం జరిగింది అన్ని ఇంటర్మీడియట్ కాలేజీల్లో ప్రైవేట్ కళాశాలలో ప్రతి జర్నలిస్టు పిల్లలకు 50 శాతం రాయితీ ఇవ్వాలని సర్కులేషన్ ఇవ్వడం జరిగింది. దీనికి యూనియన్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్ల రాకేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, మామిడాల కిరణ్, వంగపుంగమ గౌడ్, టీబీజేఎ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, టీబీజేఎ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, ఎలిసెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో వరదల ముప్పుకు శాశ్వత పరిష్కారం

**- ఆరు కోట్ల తో కరకట్ట నిర్మాణం కు ప్రతిపాదనలు**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ 6,9 వార్డులలో గత 20 సంవత్సరాలు నుండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ మురళీకృష్ణా వైస్ చైర్మన్ కట్ల సంతోష్ శాశ్వత పరిష్కారం దిశగా ముందుకు అడుగులు వేశారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచనల మేరకు ఇందిరమ్మ కాలనీకి వరదల ముప్పు లేకుండా చూసేందుకు ముందస్తు చర్యలు భాగంగా వెనుక భాగంలో సిల్ట్ తీసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ ,వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ హెల్త్ అండ్ మెడికల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ తో కలిసి పనులను ప్రారంభించి పలు సూచనలు చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ వరదలు వచ్చిన సమయంలో శిబిరాలకు తరించడం జరిగేది ,అలాంటి సమస్య లేకుండా ఉండే అందుకే ఈ ప్రయత్నం మొదలుపెట్టామని ,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కరకట్ట నిర్మాణానికి 6 కోట్ల రూపాయలను ప్రతిపాదన పంపడం జరిగింది ,త్వరలోనే దానికి అనుమతులు రానున్నాయి ,ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక తిరుతుంది అని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో పలువురు ఇందిరమ్మ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మతల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి శ్రీనివాస్ యాదవ్

**-ఎల్లమ్మతల్లి దేవాలయం 4వ వార్షికోత్సవంలో పాల్గొన్న శ్రీనివాస్ యాదవ్**

**-దేవాలయం నిర్మాణానికి సహయ సహకారాలు అందించిన సియల్ శ్రీనివాస్ యాదవ్ కు సన్మానం-శాలువాతో సన్మానించిన రజక సంఘం నాయకులు**



నేటిశుభోదయ:తలకొండపల్లి :రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని రజకుల, కుల దైవం శ్రీ శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి నాలుగో వార్షికోత్సవం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణం, అంగరంగ వైభవంగా నిర్వహించారు, కళ్యాణ మహోత్సవానికి రజకుల ఆహ్వానం మేరకు, ముఖ్యం అతిథిగా, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సియల్ శ్రీనివాస్ యాదవ్, మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ ముజీబుర్ రహెమాన్, పాల్గొని అమ్మ వారి ఆశీర్వాదం తీసుకున్నారు., ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ,ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి సియల్ శ్రీనివాస్ యాదవ్ తన సొంత డబ్బులు ఒక లక్ష రూపాయలు అందించటం జరిగింది, మా గుడి నిర్మించి ఇంత ఘనంగా 4వ వార్షికోత్సవం జరుపుకుంటున్నాం అంటే, ఆయన సహయ సహకారాలతో అని కొనియాడారు, ఆనాడు గుడి నిర్మాణానికి డబ్బులు లేక తీవ్ర ఆర్థిక సమస్యతో ఉంటే,నేనున్నాను అంటు మా సంఘం సభ్యులను అందరినీ పిలిచి, మీరు ఇబ్బంది పడకండి మీ గుడి నిర్మాణానికి నావంతు సహయ సహకారాలు అందిస్తానని, ఒక లక్ష 1.00000 రూపాయలు అందించటం జరిగింది అని గుర్తు చేసుకున్నారు,మా గుడి నిర్మాణానికి సహయ సహకారాలు అందించిన మీకు ఎలప్పుడు కృతజ్ఞత తో ఉంటాం అని ఎల్లమ్మ తల్లి గుడి కమిటీ సభ్యులు తెలిపారు,అనంతరం రజక సంఘం నాయకులు, సియల్ శ్రీనివాస్ యాదవ్ ని జిల్లా మాజీ కో ఆప్షన్ మెంబర్ ముజీబుర్ రహెమాన్ ని శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కల్వకోలు వెంకటయ్య, తిరుపతయ్య, జర్నలిస్ట్ యాదగిరి, శ్రీనివాస్, శ్రీశైలం, రాజు, నరేష్, సిహ్మయ్య, వెంకటేష్, రవి, యాదయ్య, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు

## రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు

**: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- ఏదులాపురం మునిసిపల్ పరిధిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ కరుణగిరి నూతన శాఖ ప్రారంభం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు అందనున్నాయని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలోని కరుణగిరిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) నూతన శాఖను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులు, సాధారణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఈ నూతన శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన ఆర్థిక సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.సహకార రంగం అభివృద్ధి చెందితే రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని, వ్యవసాయ రుణాలు, పొదుపు పథకాలు, ఇతర బ్యాంకింగ్ సేవలు ప్రజలకు సత్వరంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు వెల్లడించారు. డీసీసీబీ విస్తరణతో స్థానిక ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం



మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ నవీన్, డీసీఓ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల కథల పోటీలకు ఎంట్రీలు పంపండి

**- ప్రపంచ బాలల తెలుగు మహాసభల నిర్వాహకులు డాక్టర్. గజల్ శ్రీనివాస్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ ఏడాది డిసెంబర్ 5, 6 తేదీలలోఒంగోలు నగరంలోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో జరగనున్న నాలుగవ ప్రపంచ బాలల తెలుగు మహాసభలు సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో బాలబాలికల కోసం తెలుగు కథల రచనా పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రపంచ బాలల తెలుగు మహాసభల నిర్వహకులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు, ముమ్మారు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డాక్టర్. గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాషా సాహిత్యాల పట్ల చిన్నారుల్లో ఆసక్తి పెంపొందించడం, సృజనాత్మక రచనా నైపుణ్యాలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.పోటీలు రెండు విభాగాలలో నిర్వహించబడతాయని తెలిపారు. మొదటి విభాగంలో 6 నుండి 10 సంవత్సరాల లోపు పిల్లలు,రెండవ విభాగంలో 11 నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలు కథలు పంపాలని తెలిపారు. వచ్చేనెల 31వ తేదీ లోగా బాలలు తమ కథలను పంపాలని కోరారు. ఈ కథల పోటీల ఫలితాలను ఆగస్టు పదవ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు.కథ రెండు ఎ4 సైజు పేజీలకు మించకూడదు.కథ పూర్తిగా రచయిత స్వంత సృజన అయి ఉండాలి.ఇంతకు ముందు ఎక్కడా ప్రచురితం కాని రచన మాత్రమే పంపాలి. అనువాదాలు అనుమతించబడవు.తెల్లకాగితంపై స్పష్టంగా ఒకవైపు మాత్రమే రాయాలి , తెలుగులో టైప్ చేసి పంపవచ్చును.కథ చివర రచయిత పేరు, వయస్సు, తల్లిదండ్రుల పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నంబర్ తప్పనిసరిగా పేర్కొనాలి.న్యాయనిర్ణేతల నిర్ణయమే తుది నిర్ణయంగా పరిగణించబడుతుంది.ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ 3,116/-ద్వితీయ బహుమతిగా -- రూ 2,116/-తృతీయ బహుమతి -- రూ 1,116/-మూడు ప్రోత్సాహక బహుమతులు -- రూ 516/- చొప్పున విజేతలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రం, పతకం ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై అందజేయబడతాయని గజల్ శ్రీనివాస్ తెలిపారు. కథలు పంపవలసిన చిరునామా- ధూళిపాళ్ళ మాధవి,సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9949735253.తెలుగు భాషను ప్రేమించే చిన్నారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా బాలల ప్రపంచ తెలుగు మహా సభల కార్యక్రమాల అంతర్జాతీయ, జాతీయసమన్వయకర్తలు రాధికా మంగిపూడి, కొల్లి రమావతి కోరారు.అర్హత కలిగిన కథలు వివిధ తెలుగు పత్రికలయందు, ప్రత్యేక సంచికల యందు ప్రచురితము కాగలవని మహా సభలముఖ్య సమన్వయ కర్తలు డా.కొత్త మురలీధర్ రెడ్డి, కోగంటి శ్రీకాంత్ లు తెలిపారు.

## ఉద్యమాలే సిపిఐ కి బలం : సిపిఐ నేత భాగం హేమంతరావు




ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించడం ద్వారానే సిపిఐ బలోపేతం కానున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. మంగళవారం కొణిజర్ల దొండపాటి భవన్లో ఎస్ కే సలీం అధ్యక్షతన జరిగిన సిపిఐ గ్రామ శాఖ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో కమ్యూనిస్టు పార్టీల పోరాట త్యాగాల వల్ల పేదవాడికి ఇంటి స్థలం, ఇల్లు , సాగు భూములు, రేషన్ కార్డులు ,పెన్షన్లు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువైనవి అని వారు అన్నారు. ప్రస్తుతం రాజకీయ పార్టీలు అధికారం కోసం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికార పీఠం లక్ష్యంగా పని చేస్తున్నాయని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు చైతన్యంతోని తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజా తిరుగుబాటుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీలు చట్టసభల్లో బలంగా ఉన్నప్పుడే పేద ప్రజలకు మేలు జరిగే అవకాశాలు ఉంటాయని లేకుంటే బిజెపి ఇతర బూర్జువ పార్టీలు అధికారులకు వస్తే వారి ప్రయోజనాల కోసమే పనిచేస్తాయని వారు పేర్కొన్నారు . ఈ శిక్షణ తరగతులు ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర సభ్యులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జముల జితేందర్ రెడ్డి, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఏనుగు వెంకటేశ్వరరావు దేశంలో కమ్యూనిస్టు పాత్ర అనే అంశాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, దొండపాటి రమేష్, జిల్లా నాయకులు స్వర్ణ రమేష్, గ్రామ శాఖ సహాయ కార్యదర్శి తోటపల్లి సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిరేణి మాజీ సర్పంచ్ ఉడుగు పాపయ్యకు ఘన నివాళి



తిరుమలాయపాలెం/ జూన్ 09/శుభోదయ న్యూస్:మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఉడుగు పాపయ్య అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆయన భౌతిక కాయంపై పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉడుగు పాపయ్య సిపిఐ పార్టీ ఎదుగుదలకు ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఆయన మృతి చెందడం సిపిఐ పార్టీ కి తీరనిలోటని అన్నారు. పాపయ్య ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ,సిపిఐ సీనియర్ నాయకులు చావా వెంకట్రావు, మండల సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్, గుగ్గిల అంబేద్కర్, సిరి గద్దె ఉపేందర్, తదితరులు నివాళులర్పించారు.

## జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు ఎంపిక



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 09: కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో ఈ నెల 11 నుండి 14 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి మేజర్ లీగ్ బేస్‌బాల్ కప్ ఇండియా --2026 పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం జట్టును అభినందించారు.గత ఏప్రిల్ నెల 23 నుండి 26 వరకు ఆర్మూర్ క్రీడా మైదానంలో నిర్వహించిన నిజామాబాద్ రీజినల్ ఉభయ రాష్ట్రాల మేజర్ లీగ్ బేస్‌బాల్ కప్ ఇండియా అండర్--11 ఛాంపియన్‌షిప్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి గ్రూప్ బి విజేతగా నిలిచి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకొని జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని పేర్కొన్నారు.పాఠశాలకు చెందిన హర్షిత్, సతీష్, శివచరణ్, శ్రీరామ్, సాయి సృజన్, అభిరామ్, విశ్వక్ సేనా, విధ్వాన్, రిషివరుణ్ తేజ్, రిశ్విత్, పి. రిత్విక్, టి. రిత్విక్ లు సభ్యులుగా, పాఠశాల పి.ఈ.టి. ఉపాధ్యాయులు బాదావత్ సంతోష్, దండు అనిల్ లు కోచ్, మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు బెంగుళూరుకు వెళ్తున్న సత్యశోధక్ పాఠశాల జట్టు విద్యార్థులను మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయి వేదిక వరకు చేరుకోవడం గొప్ప విజయమని, విద్యార్థులు తమ క్రీడా ప్రతిభ, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తితో అత్యుత్తమ ప్రదర్శన చేసి విజయం సాధించుటకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీలు అనిల్, సంతోష్, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారం వస్తే సమాజాన్ని అణిచివేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్...

**- పదేండ్లు ప్రశాంతంగా ఉన్న మంథనిని అల్లకల్లోలం చేస్తున్నరు- మంథనిలో దుద్దిళ్ల రాజ్యాంగం..పోలీసుల రాజ్యం నడుస్తుంది- మా వర్గాలకు తగువులాట పెట్టి హైదరాబాద్‌లో మంట కాగుతున్న దుద్దిళ్ల**

**- దుద్దిళ్ల అడుగులకు మడుగుల ఒత్తే పోలీసులను వదిలిపెట్టం- జైల్ భరోకు పిలుపునిస్తే మీ జైల్లు కూడా సరిపోవని గమనించాలె- కాంగ్రెస్ నాయకుడిని కాపాడేందుకే పూదరి సత్యంను అరెస్ట్ చేసిండ్లు**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని, జూన్-09,నేటి శుభోదయ:మూడు ఓట్లు ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు ఈ సమాజాన్ని అణిచివేస్తూ తొక్కిపెడుతూ ఎవరు మాట్లాడితే వాళ్లను జైలుపాలు చేస్తూ రాజ్యమేలుతున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు,కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్‌ను మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్ట్ చేయడంతో రామగుండం సీపీ కార్యాలయం చేరుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. పదేండ్లు ప్రశాంతంగా ఉన్న మంథనిని అల్లకల్లోలం చేస్తున్నారని, ప్రతి రోజు ఏదో ఒక విధ్వంసంతో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని అన్నారు. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌లో బండి రాజు అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలో అక్రమంగా పూదరి సత్యనారాయణగౌడ్‌ను అరెస్ట్ చేశారని, పూదరి అరెస్ట్ చెల్లదని ఇప్పటికే ఒకసారి జడ్జి చెప్పారని, ఈసారి కూడా జడ్జి పూదరి అరెస్ట్ చెల్లదని వెనక్కి పంపించారని, రామగుండం పోలీసులకు ఖాకీ దుస్తులు వేసుకునే నైతిక హక్కు లేదని, ఇప్పుడు పోలీసులు తలలు ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. ఈనాడు మంథనిలో దుద్దిళ్ల శ్రీధర్ రాజ్యంగం, పోలీసుల రాజ్యం నడుస్తుందని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నడుస్తలేదన్నారు. రాజ్యాంగం బుక్కు పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనికి వచ్చి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్టుకునే కర్ణాటక ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిండని, మంథనిలో రాజ్యాంగాన్ని వంచించి అవమానపర్చి చేతులో పట్టకున్నందుకు సిగ్గు పడాలన్నారు. గతంలో దుద్దిళ్ల శ్రీధర్, ఆయన జోకర్ తమ్ముడు కలిసి తనపై రౌడీషీట్ పెట్టించాడని, అయినా తాము వాళ్లను, వాళ్ల అడుగులకు మడుగులు ఒత్తిన పోలీసులను వదిలిపెట్టమని అన్నారు. కానీ పూదరి సత్యనారాయణను రాత్రి రెండు గంటలకు పట్టుకు వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్, ఆయన తమ్ముడు హైదరాబాద్‌లో ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని, వాళ్లకు వత్తాసు పలుకుతున్న పోలీసులను వదిలిపెట్టమని హెచ్చరించారు. దుద్దిళ్ల రాజ్యాంగం ఎక్కువ రోజులు నడువదని, ఇంకా రెండున్నర ఏండ్లు మాత్రమేనని ఆ తర్వాత ఇదే రోడ్డు మీద మీ బార్య తల్లి కూడా ఇక్కడ ఏడ్చే రోజులను తీసుకువస్తమని హెచ్చరించారు. గౌడ్స్, కాపు వర్గాల్లో మా వాళ్లలో వాళ్లకే తగువులాటలు పెట్టించి హైదరాబాద్‌లో దుద్దిళ్ల శ్రీధర్ మంట కాగుతున్నాడని, రామగుండం పోలీసులను ఇప్పటికే హెచ్చరించినా మార్పు రావడం లేదన్నారు. ఇప్పటికే జైలుభరో కార్యక్రమం పెడుతామని చెప్పామని, జైలుభరో పెడితే మమ్మల్ని జైల్లో పెట్టడానికి మీ జైల్లు సరిపోవని ఆయన అన్నారు. ఐపీఎస్ అధికారి అంటే రాజ్యాంగాన్ని రక్షించే విధంగా పని చేయాలని, కానీ ఇక్కడ ఐపీఎస్ అధికారి ఉన్నా రాజ్యాంగం అవమానపడుతుందంటే మీ యూనీఫాంకే అవమానం అని గమనించాలని, పూదరి సత్యనారాయణ అరెస్ట్ చెల్లదని రెండోసారి కోర్టు జడ్జి వెనక్కి పంపించారని ఆయన గుర్తు చేశారు.ఆత్మహత్య చేసుకున్న బండి రాజు తమ్ముడు ఇచ్చిన స్టేట్ మెంట్, బాధిత కుటుంబానికి రూ.25లక్షలు ఇస్తమని రాజు మృతికి కారకుడైన వ్యక్తి బాండ్ పేపర్ రాసి ఇచ్చారని ఆయన వివరించారు. అయితే రాజు ఆత్మహత్యకు కారకుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడంతో బాధిత కుటుంబానికి ఇచ్చే రూ.25లక్షలు ఇవ్వకుండా మోసం చేయడానికి, సదరు వ్యక్తిని కాపాడటానికి, దుద్దిళ్ల శ్రీధర్ కు వత్తాసు పలుకడానికి రాత్రికి రాత్రే పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేశారని, ఏ వన్‌ను వదిలిపెట్టి పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేయడం ఇంత దౌర్భాగ్యమా అని ప్రశ్నించారు. ఆనాడు ఇక్కడ పని చేసిన ఎస్ఐలు సీఐలను జైలుకు పంపడానికి దుద్దిళ్ల శ్రీధర్ కుట్రలు చేస్తే తాను కాపాడినా వాళ్లకు ఆ విశ్వాసం కూడా లేకుండా పోయిందని వాపోయారు. ఈ విషయంలో మంథని సీఐ రాజు, ఏసీపీ రమేష్‌లను మిమ్మల్ని వదిలిపెట్టమన్నారు. మరో రెండున్నర ఏండ్లలో కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, పదేండ్లు తాము అధికారంలో ఉన్నప్పుడు పోలీసులతో కలిసి గొప్పగా సేవలు అందించామని ఓపిక పడుతుంటే అరాచకాలు చేస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఆనాడు ఇక్కడ పని చేసిన పోలీసులు నిష్పక్షపాతంగా పని చేశారని, గంజాయి కుట్రకు ఇక్కడ సీపీగా ఉన్న దుగ్గల్ సహకరించడని దుద్దిళ్ల శ్రీధర్ హైదరాబాద్ పోలీసుల ఆశ్రయించిన విషయం గుర్తించాలన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు పోలీసులను వాడుకుంటరని, రామగుండం సీపీ పరిధిలో పని చేసే వాళ్లతో అవమానాలు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. ఇప్పటికే కాటారం, భూపాలపల్లి జిల్లా, రామగుండం సీపీ పరిధిలోని పోలీసులు మమ్మల్ని కేసులతో అణిచివేయలేరని,దుద్దిళ్ల శ్రీధరో తామో తేల్చుకుంటామన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా తనను తన భార్యను అంతం చేసే దాకా పోరాటం చేస్తూనే ఉంటమన్నారు. ఇప్పటికైనా పోలీసులు జాగ్రత్తగా ఉండాలని, రాజ్యాంగాన్ని అనుసరించి పని చేయాలని, ఖాకీ యూనీఫాం రక్షిస్తూ ప్రజలకు ఒక నమ్మకం కల్గించి గౌరవించేలా పని చేయాలని ఆయన హితవు పలికారు.

### బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బంది పెడితే శంకరిగిరి మాన్యాలే...మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టే పోలీసులకు శంకరగిరి మాన్యాలు తప్పవని, జీవితంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్, నాయకులను,కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రజలు కన్నెర్ర జేస్తారని ఆయన అన్నారు. రామగుండం సీపీ పరిదిలోని సీఐలు, ఎస్సైలు కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పని చేస్తున్నట్లు అర్థం అవుతోందని అన్నారు. ఆనాడు పూదరి సత్యనారాయణగౌడ్ పై పెట్టిన కేసును జడ్జి రిజెక్ట్ చేశారంటే పోలీసులు అవమానపడాలని ఆయన అన్నారు. శ్రీధర్‌బాబు, మక్కాన్ సింగ్ చెప్పారని పని చేస్తే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పని చేయాల్సి ఉంటుందని గమనించాన్నారు. రామగుండం సీపీ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ కార్యాలయలని బోర్డులు పెట్టే పరిస్థితి తీసుకురావద్దని, ఇక్కడి పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేసేలా సీపీ ఆదేశాలు జారీ చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రతి స్టాక్ పాయింట్ లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ

**రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా బుకింగ్ యాప్ ద్వారా ప్రణాళికాబద్ధంగా పంపిణీ**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**

**ఎరువుల గోడౌన్లు,విక్రయ కేంద్రాలు తనిఖీ**

**నానో యూరియా వినియోగాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించండి**

**రైతులకు అవగాహన కల్పించిన జిల్లా పాలనాధికారి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 09 నేటి శుభోదయ :జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లలో,సేల్ పాయింట్లలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు.వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని,రైతులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు.ఎడపల్లి మండలంలోని జానకంపేట్,ఎడపల్లిలో గల ఎరువుల గిడ్డంగులు,విక్రయ కేంద్రాలను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు.గోడౌన్లలో నిల్వ ఉన్న యూరియా,ఇతర ఎరువులను పరిశీలించి,స్టాక్ వివరాల రిజిస్టర్ లో పొందుపరచిన వాటికి అనుగుణంగా నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు.ఇప్పటివరకు ఎన్ని ఎరువుల బస్తాలు వచ్చాయి,ఎన్ని పంపిణీ చేశారు,ఇంకనూ ఎంత పరిమాణంలో నిల్వలు రావాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.యూరియా బుకింగ్ యాప్ పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలన జరిపి,యాప్ వల్ల సమకూరే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు.మన రాష్ట్రంలో అమలు అవుతున్న బుకింగ్ యాప్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఎరువుల పంపిణీ కోసం అమలు చేస్తున్నాయని అన్నారు.ఈ యాప్ వల్ల ఎలాంటి నష్టం లేదని,గత రబీ సీజన్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఎరువులు పక్కదారి పట్టకుండా,పారదర్శకంగా,ప్రణాళికాబద్ధంగా యూరియా పంపిణీకి బుకింగ్ యాప్ దోహదపడుతుందని,దీని విషయంలో రైతులు అపోహలకు గురి కావద్దని సూచించారు.నానో యూరియా వాడకం వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు.ప్రయోగాత్మకంగా కొంత పరిమాణంలో నానో యూరియాను వినియోగించి ఫలితాలను స్వయంగా పరిశీలించాలని రైతులకు హితవు పలికారు.అయితే రైతులను నానో యూరియా కొనాలని బలవంతం చేయవద్దని,వారు కోరిన ఎరువులు మాత్రమే అందించాలని,ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని,డీలర్ల లైసెన్సులు రద్దు చేసేందుకు కూడా వెనుకాడబోమని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.జిల్లా రైతుల అవసరాలకు సరిపడా ప్రస్తుతం 27 వేల మెట్రిక్ టన్నుల పైచిలుకు యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని,ఎక్కడ కూడా కొరత ఏర్పడకుండా రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలకు నిల్వలను చేరవేస్తున్నామని తెలిపారు.పలు సొసైటీలు డిఫాల్ట్ లో ఉండగా,వాటి పరిధిలోని రైతులకు సైతం ఇబ్బందులు తలెత్తకూడదని,స్థానికంగానే వారికి ఎరువులు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో డీ.సీ.ఎం.ఎస్ ద్వారా ఎరువుల పంపిణీ జరిపిస్తున్నామని అన్నారు.ఒకింత ముందుగానే పంటలు విత్తుకునే బోధన్,బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలో ఇప్పటికే రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని,తదుపరి నిజామాబాద్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాలలో కూడా పక్కాగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నామని,స్టాక్ పాయింట్లకు ఎరువుల నిల్వలు చేరవేశామని కలెక్టర్ వివరించారు.మోతాదుకు మించి ఎరువులు,క్రిమిసంహారక మందులు వినియోగించకుండా,వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి,జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్,తహసీల్దార్ దత్తాద్రి,జానకంపేట్ సర్పంచ్ అనురాధ,సొసైటీ చైర్మన్ నరేందర్,స్థానిక అధికారులు పాల్గొన్నారు.



## ఎరువుల స్టాక్ పాయింట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 09 నేటి శుభోదయ :ఎరువుల గిడ్డంగులు,విక్రయ కేంద్రాలను వ్యవసాయ,రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు,వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా యూరియా,ఇతర ఎరువుల పంపిణీ జరిగేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు.రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు,సూచనలు అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.నిబంధనలకు అనుగుణంగా క్రాప్ బుకింగ్ కలిగి ఉన్న రైతులకే పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా నిర్ణీత పరిమాణంలో బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు.బ్యాక్ వాటర్ ఏరియాలోని భూములను ప్రభుత్వం భూసేకరణ జరిపి నష్టపరిహారం చెల్లించినందున,అలాంటి భూములలో పంటలు సాగు చేసే వారికి క్రాప్ బుకింగ్ చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వం అందించే సబ్సిడీలు,ఇతర ప్రయోజనాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా పంట భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా క్రాప్ బుకింగ్ చేసుకునేలా చూడాలన్నారు.కాగా ఆయా గ్రామాలలో అంగన్వాడి భవనాలు,గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అనువైన స్థలాలను గుర్తిస్తూ,త్వరితగతిన కేటాయించాలని తహసిల్దార్లను ఆదేశించారు.ఎక్కడ కూడా స్థలం అందుబాటులో లేనందున నిధులు వెనక్కి మళ్ళిపోకుండా చొరవ చూపాలని అన్నారు.ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియ (ఎస్.ఐ.ఆర్) అమలుకు సంబంధించి బీ.ఎల్.ఓలు,బీ.ఎల్.ఏలకు ఆయా విడతలలో అందించనున్న శిక్షణ కార్యక్రమాలలో సహాయ ఈ.ఆర్.ఓలు,బీ.ఎల్.ఓ సూపర్వైజర్లు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు.ఎస్.ఐ.ఆర్ ప్రీ-మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ జన గణన ప్రక్రియ పక్కాగా జరిగేలా నిశిత పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి,ఆయా మండలాల తహసిల్దార్లు,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



## మామిడిపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్-2 ఘనంగా ముగింపు

**శ్రీనివాసులగూడా జట్టుకు విజేత ట్రోఫీ**

**-- గ్రామీణ క్రీడాకారులకు అండగా ఉంటాం: అనిల్ రెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 09 :రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మామిడిపల్లిలో నిర్వహించిన మామిడిపల్లి ప్రీమియర్ లీగ్ ( ఎంపిఎల్) సీజన్-2 అండర్-20 క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. మామిడిపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో ఆరు జట్లు పాల్గొని క్రీడా ప్రతిభను ప్రదర్శించాయి. ఫైనల్ మ్యాచ్‌లో శ్రీనివాసులగూడా జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి రూ.10,000 నగదు బహుమతిని సొంతం చేసుకుంది. ఆ జట్టుకు వినయ్ కెప్టెన్‌గా వ్యవహరించారు. రన్నరప్‌గా నిలిచిన మసీదు మామిడిపల్లి జట్టు రూ.5,000 నగదు బహుమతిని అందుకుంది. ఆ జట్టుకు సాయిరాం నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువ క్రీడాకారులు మరింతగా ఎదిగి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామీణ యువతకు మంచి అవకాశాలు కల్పించేందుకు తాను ఎల్లప్పుడూ సహకారం అందించడానికి సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన క్రీడాకారులు, నిర్వాహకులు, గ్రామస్తులు మరియు యువతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు మజీద్, షఫీ, మహేష్, నరసింహ, దర్శన్, రవి, రాకేష్, రాము తదితరులు పాల్గొన్నారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించే ఇటువంటి పోటీలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తాం

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**- రైతులకు అందుబాటులో బ్యాంకింగ్ సేవలు**

**- దేశంలోనే 20 వేల కోట్ల రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వం**

**- ప్రత్యామ్నాయ పంటలతో అధిక ఆదాయం సాధించే దిశగా రైతులు అడుగులు వేయాలి**

**- చెరువుమాదారం డిసిసిబి బ్యాంక్ బ్రాంచ్ ను ప్రారంభించిన మంత్రులు తుమ్మల, పొంగులేటి**



ఖమ్మం , నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసి రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన వ్యవసాయ ప్రాంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) శాఖను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి మంత్రి తుమ్మల ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో డీసీసీబీ బ్యాంకు శాఖ ఉండాలనే ఉద్దేశ్యంతో చెరువు మాదారం గ్రామంలో నూతన సహకార బ్యాంకు శాఖను ప్రారంభించామని తెలిపారు. సహకార బ్యాంకులు రైతులకు మాత్రమే కాకుండా గ్రామీణ ప్రజలందరికీ మెరుగైన ఆర్థిక సేవలు అందిస్తున్నాయని అన్నారు.పాలేరు నియోజకవర్గ పరిధిలో సాగునీటి వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, ఇక్కడ అన్ని విధాలుగా కష్టపడే రైతులు నివసిస్తున్నారని అన్నారు. పాలేరుకు ఉన్న నీటి సౌకర్యం తెలంగాణ రాష్ట్రంలో మరే నియోజకవర్గానికి లేదని తెలిపారు.నిజాం హయాంలో నిర్మించిన పాలేరు రిజర్వాయర్, కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో నిర్మితమైన నాగార్జునసాగర్, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పూర్తవుతున్న సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు పాలేరు ప్రాంతాన్ని మరింత సస్యశ్యామలం చేస్తాయని పేర్కొన్నారు.కొండలను దాటుకుంటూ సొరంగాల ద్వారా గోదావరి జలాలు పాలేరు వైపు అడుగులు వేస్తున్నాయని తెలిపారు. కాలువలు, టన్నెల్ నిర్మాణాలపై గత పాలకులు నిర్ణయాలు తీసుకోకుండా పనులను పెండింగ్‌లో ఉంచారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ డిమాండ్ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టుకు అదనంగా 4,800 కోట్లు మంజూరు చేశారని తెలిపారు.పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి జలాలు రావాలంటే జూలూరుపాడు టన్నెల్ పూర్తి కావాలని, ఆ పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్ యాతాలకుంట టన్నెల్ పనులు ఇటీవల పూర్తయ్యాయని, జూలూరుపాడు టన్నెల్‌ను కూడా ఏడాది వ్యవధిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.గత రెండున్నర సంవత్సరాల కాలంలో రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు లక్ష కోట్ల రూపాయలు జమ చేశామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒకే సంవత్సరం లో 20 వేల కోట్ల రుణమాఫీ జరగలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మాత్రమే అది సాధ్యమైందన్నారు. ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ రూ.20 వేల కోట్ల రుణమాఫీ, దేశంలో అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. మొక్కజొన్న, జొన్నల వంటి పంటలను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా కొంతమంది రైతులు తెలంగాణకు వచ్చి తమ పంటలను విక్రయిస్తున్నారని పేర్కొన్నారు.డీజిల్, యూరియా సరఫరాలో జాతీయ స్థాయిలో సమస్యలు ఎదురైనప్పటికీ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని, దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ స్థాయిలో కొనుగోలు చేయలేదని తెలిపారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేశామని పేర్కొన్నారు. రైతు సమస్యలను ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూస్తున్నాయని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు సమయం వచ్చినప్పుడు ఆశీర్వదించాలని కోరారు.ఈ ఏడాది ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడే అవకాశముందని, వర్షపాతం తగ్గే అవకాశాలపై వాతావరణ శాఖ హెచ్చరిస్తోందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షపాతం పరిస్థితులను బట్టి ఏ పంటలు సాగు చేయాలో వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు ఇస్తారని, వారికి రైతులు సహకరించాలని కోరారు.ప్రతి గ్రామం, మండలానికి సంబంధించిన వాతావరణ సమాచారాన్ని మొబైల్ యాప్ ద్వారా రైతులకు అందించే వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. యూరియా, పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అవసరమైన మేరకు సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.భూసార పరీక్షలు చేయించుకుని అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు వినియోగించాలని, అధిక ఎరువుల వినియోగం భూసారాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్‌తో పాటు అధిక ఆదాయం వచ్చే ఇతర పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు.తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రోజుల్లో పాలేరు ప్రాంతంలో ఎకరం భూమి రూ.50 వేలకే లభించేదని, ప్రస్తుతం రూ.50 లక్షలకు తక్కువ ధర ఎక్కడా లేదని తెలిపారు. ఒకప్పుడు పేదరికానికి ప్రతీకగా ఉన్న పాలేరు నేడు సంపన్న నియోజక వర్గంగా మారిందని పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో పూర్తి చేసుకుంటామని తెలిపారు.రైతుల భద్రత, రహదారుల పరిరక్షణ దృష్ట్యా కేజీ వీల్స్ ట్రాక్టర్లను రోడ్లపై నడపరాదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ ను ఆదేశించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గతంలో సహకార బ్యాంకులు కేవలం రైతులకు మాత్రమే పరిమితమనే అభిప్రాయం ప్రజల్లో ఉండేదని అన్నారు. ప్రస్తుతం ప్రతి ప్రధాన మండల కేంద్రంలో కొత్త శాఖలను ఏర్పాటు చేస్తూ సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు. కమర్షియల్ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులతో పోటీగా సహకార బ్యాంకులు కూడా ఆధునిక సేవలు అందిస్తున్నాయని చెప్పారు.ఉమ్మడి రాష్ట్రం నుంచే సహకార రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్ల ఈ మార్పు సాధ్యమైందని అన్నారు. పాలేరు నియోజక వర్గ పరిధిలో రెండో డీసీసీబీ శాఖ ప్రారంభించడం సంతోషకరమని, దీనికి సహకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు ధన్యవాదాలు తెలిపారు.ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం డీసీసీబీ 54వ శాఖను ప్రారంభించడం సంతోషకర మన్నారు. గ్రామీణ ప్రజలు, రైతులకు ఈ బ్యాంకు సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. శాఖ విస్తరణకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించారు.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూప్రతి మూడు నెలలకు ఒక సారి బ్యాంకర్లతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి డీసీసీబీ బ్యాంకులు అధికంగా రుణాలు అందిస్తున్నాయని చెప్పారు. రైతులు కూడా రుణాలను సకాలంలో తిరిగి చెల్లిస్తూ బ్యాంకు ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తున్నారని పేర్కొన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం డీసీసీబీ రూ.5 కోట్ల లాభాలను నమోదు చేసిందని తెలిపారు. బ్యాంకు అభివృద్ధి ఇదే విధంగా కొనసాగి మరింత మంది ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని ఆకాంక్షించారు.అనంతరం అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం



రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి సిఈఓ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, డిసిఓ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూముల కబ్జాపై ఎమ్మెల్యే భూపతి రెడ్డి విమర్శలు



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 09:సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో అటవీ భూముల కబ్జా, చెట్ల నరికివేత వ్యవహారంపై నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి స్పందించారు. ఈ ఘటనలు గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ స్వగ్రామంలోనే జరుగుతున్నా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. అటవీ భూములు కబ్జాకు గురవుతున్నా గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు. అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## కేశంపేట ఫోటోగ్రఫీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షుడిగా చిర్ర ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా సూరముని శివలింగం ముదిరాజ్**



కేశంపేట, నేటి శుభోదయ:రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలో ఫోటోగ్రాఫర్ల హక్కుల సాధన, సంక్షేమం మరియు వృత్తి అభివృద్ధి లక్ష్యంగా ఫోటోగ్రఫీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని స్థానిక ఫోటోగ్రాఫర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా భక్తవత్సల్, అధ్యక్షుడిగా చిర్ర ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా సూరముని శివలింగం ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా సుధాకర్, కోశాధికారిగా మిద్దె గిరి, కుటుంబ భరోసా ఇన్‌చార్జిగా ప్రభాకర్, ప్రచార కార్యదర్శిగా శ్రీకాంత్ గౌడ్ ఎన్నికయ్యారు. రంగా నాయక్, గణేష్ గౌడ్ సలహాదారులుగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చిర్ర ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడతానని, సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు.ప్రధాన కార్యదర్శి సూరముని శివలింగం ముదిరాజ్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లందరూ ఐక్యంగా ఉండాలని, సంఘ సభ్యుల్లో ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు అందరూ ఒక కుటుంబంలా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నూతన కమిటీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## మైలార్దేవపల్లిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరైన సదుపాయాలు లేక రోగుల బాధలు వర్ణాతీతం:ఎస్ వెంకటేష్.



రాజేంద్రనగర్,జూన్ 9(నేటి శుభోదయ):ప్రజా పాలనలో పడకేసిన ప్రభుత్వ ఆసుపత్రులు..వైద్యమో నారాయణ అంటున్నారని ప్రజల ఆవేదనను ఎస్ వెంకటేష్ తెలిపారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధి కాటేదాన్ లో బస్తి బాట కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు.ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో మైలార్ దేవ్ పల్లి బస్తీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దవాఖానాను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటేష్ నాయకులు కలిసి దవాఖానాల్లో మౌలిక వసతులు సదుపాయము చికిత్స,రోగుల స్థితిగతులు తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..దవాఖాన పరిసర ప్రాంతంలో పరిశుభ్రత లోపించిందని అదేవిధంగా దవాఖానాలో విద్యుత్ సరఫరా లేక మండుటెండలో వచ్చిన వారికి సరైన వెలుతురు లేక ఫ్యాను లేక ఉక్కపోతతో వచ్చిన రోగులతో పాటు సిబ్బందికి తీవ్ర ఇబ్బంది కలుగుతున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు.దవాఖానకు వచ్చిన రోగులకు అసౌకర్యం లేకుండా అన్ని విధాల సౌకర్యాలు ఉండేటట్లు చూడాలని స్థానిక ఎమ్మెల్యే గారిని అదేవిధంగా సంబంధిత అధికారులను కోరారు.దవాఖానను సందర్శించిన వెంకటేష్,నాయకులు ఆసుపత్రికి వచ్చిన రోగులకు మంచినీళ్లు పండ్లు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్,రాము యాదవ్,రాఘవేందర్ యాదవ్,రాజేష్ యాదవ్, మైసిరెడ్డి, అరుణ రెడ్డి,సరిత మహేష్, కొంపల్లి జగదీష్, అశోక్ కుమార్,ప్రవీణ్, వెంకటరమణ, యాదగిరి, భాస్కర్, అనిల్, నాని చారి, రవి, రిషి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఫలితాలు పాల్గొన్నారు.



## మాతృ మరణాలను తగ్గించండి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 09 నేటి శుభోదయ :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మాతృ మరణాలపై సమీక్ష కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు,ఎం సి హెచ్ సూపర్వైజర్లు ప్రతి గర్భిణీ స్త్రీ ని 12 వారాల లోపు నమోదు చేయడమే కాకుండా నాలుగు సార్లు వైద్యుల చేత పరీక్షించేలా చూడాలని ధనుర్వతము రాకుండా టీకాలు ఇప్పించాలని ఒకవేళ ఎవరైనా ప్రమాదకరమైన లక్షణాలున్నట్లయితే వారిని ప్రత్యేకంగా గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ప్రతి గర్భిణీ స్త్రీని ఎత్తు,బరువు,బీపీ,హెచ్ బి,రక్తహీనత మొదలగు పరీక్షలతో పాటు హైపర్ టెన్షన్,ప్లేట్లెట్స్ పరీక్షలు నిర్వహించి,నివారణలో భాగంగా ముందస్తు ప్రసవ ప్రణాళిక రచించాలని తెలియజేశారు.సాధారణ ప్రసవాలకై తగు జాగ్రత్తలు తీసుకుంటూనే ప్రమాదకరమైన లక్షణాల గర్భిణీ స్త్రీలను స్త్రీ వైద్య నిపుణులు ఉండే ఆసుపత్రులకు ప్రసవాలకై ప్రణాళిక రచించాలన్నారు.ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు ప్రసవానికి వెళు తున్నప్పుడు వారి వెంట తప్పకుండా వెళ్లాలని సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా వారికి తగు సహాయ సహకారాలు అందించాలని కోరారు.మదర్ ఇన్ మదర్ అవుట్ గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఫోన్ ద్వారా వారికి అందించే ఆరోగ్య సేవలను గుర్తించి నమోదు చేయాలని అన్నారు.ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు,ఎల్ఎంపీని,ఈడీడీలను కరెక్ట్ గా నమోదు చేయాలని అన్నారు.ఏ ఒక్క మాతృ మరణం జరగకుండా అన్ని విధాల కృషి చేయాలని,అనివార్య కారణాలవల్ల ఎక్కడైనా మాతృ మరణం సంభవిస్తే పూర్తి సమాచారాన్ని అంటే గర్భిణీ స్త్రీ ఇంటి నుండి బయలుదేరి ఎక్కడెక్కడ ఏ రకమైన చికిత్స తీసుకున్నది ఏ లక్షణాల కొరకై ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయబడ్డది,డాక్యుమెంటేషన్ వివరాలను సేకరించాలని ఆసుపత్రి స్థాయిలో ఆడిట్ ను,సామాజిక స్థాయిలో ఆడిట్ ను నిర్వహించి మాతృ మరణాలు నమోదు ఫార్మాట్ నందు పూర్తి సమాచారాన్ని పొందుపరచాలని కోరారు.గర్భిణీ స్త్రీ ఇంటి వద్ద కుటుంబ సభ్యుల ద్వారా గాని లేదా వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల గాని లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వల్ల గాని,ఏ ఒక్క మాతృ మరణం జరగకుండా అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ సమీక్షలో మాతృ మరణాలు జరిగిన నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అర్సపల్లి,మాలపల్లి,పొతంగల్,జక్రాన్ పల్లి ల నుండి సిబ్బంది పాల్గొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్,జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ రవీందర్,డాక్టర్ సికందర్ నాయక్,డాక్టర్ సమత,స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ వీణ,డాక్టర్ వనిత,డాక్టర్ సుమ,అనస్థీషియా డాక్టర్ అనిల్ కుమార్,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శిఖరా,ఏస్ వో రాజేశ్వర్,డిప్యూటీ డెమో దుర్గారావు,డి.హెచ్.ఇ లు గన్ పూర్ వెంకటేశ్వర్లు,వేణుగోపాల్ వివిధ పీహెచ్సీల నుండి వైద్యాధికారులు,ఎం ఎల్ హెచ్ పి లు,పర్యవేక్షణ అధికారులు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ బిగాలని పరామర్శించిన ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 09 నేటి శుభోదయ :ఇటీవల కారు ప్రమాదానికి గురైన నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాలని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నిజామాబాద్‌లో పరామర్శించారు.ఈ సందర్భంగా గణేష్ బిగాల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జీవన్ రెడ్డి ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడడం సంతోషకర విషయమని పేర్కొన్నారు.త్వరగా పూర్తిగా కోలుకుని మునుపటిలాగే ప్రజా సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు.ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న గణేష్ బిగాల సంపూర్ణ ఆరోగ్యంతో మరింత కాలం ప్రజాసేవలో కొనసాగాలని జీవన్ రెడ్డి ఆకాంక్షించారు.



## అంజుమన్ ఇస్లామియా ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి: ఎంపీజే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 09 నేటి శుభోదయ :నిజామాబాద్ పట్టణంలోని అంజుమన్ ఇస్లామియా ఆధీనంలోని ఆస్తులు,భవనాలను సమాజ సంక్షేమానికి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) డిమాండ్ చేసింది.ఈ మేరకు సంస్థ ప్రతినిధులు అధ్యక్షుడు డాక్టర్ సిరాజుద్దీన్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు.దాతలు పేదలు,అనాథలు,విద్యా,సంక్షేమ కార్యక్రమాల కోసం అందించిన కోట్ల రూపాయల విలువైన ఆస్తులు ప్రస్తుతం అసలు లక్ష్యాలకు విరుద్ధంగా వినియోగించబడుతున్నాయని పేర్కొన్నారు.కొందరు అద్దెదారులు తక్కువ అద్దె చెల్లిస్తూ భవనాలను ఇతరులకు అధిక అద్దెలకు ఇచ్చి లాభాలు పొందుతున్నారని ఆరోపించారు.అసలు అద్దెదారుల వివరాలను వెల్లడించి,ప్రస్తుత మార్కెట్ విలువకు అనుగుణంగా లీజ్ ఒప్పందాలను పునరుద్ధరించాలని కోరారు.ఖాళీ భూములను వ్యక్తులకు లీజుకు ఇవ్వకుండా ఆసుపత్రులు,పాఠశాలలు,కళాశాలలు,మదర్సాల ఏర్పాటుకు వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీజే అధ్యక్షుడు హలీం ఖమర్,ఉపాధ్యక్షులు జిలాని,సజ్జాద్ అహ్మద్,ముసవ్విర్,సాజ్,హలీం,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు సరికొత్త బాటలో శంషాబాద్‌లో ఆర్టీసీ అద్దె బస్సును ప్రారంభించిన

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్లి**



రాజేంద్రనగర్,జూన్ 9(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారం చుట్టింది.మహిళా సంఘాలకు (మహిళా స్వయం సహాయక సంఘాలు) ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన నడిపేందుకు ప్రత్యేక రుణ సదుపాయం కల్పించి,వాటిని టీజీఆర్టీసీ పరిధిలో నడిపించేలా ప్రభుత్వం ఈ వినూత్న పథకాన్ని రూపకల్పన చేసింది.ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి అద్దె ప్రాతిపదికన కేటాయించిన 400 సరికొత్త బస్సులను ప్రారంభించారు.మహిళలు కేవలం గృహిణులుగానే కాకుండా,వ్యాపారవేత్తలుగా,రవాణా రంగంలోనూ భాగస్వాములు కావాలనేదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం.శంషాబాద్‌లో ఉత్సాహంగా ప్రారంభోత్సవం రాష్ట్రవ్యాప్త మహత్తర కార్యక్రమంలో భాగంగా శంషాబాద్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక మహిళా సంఘానికి చెందిన ఆర్టీసీ అద్దె బస్సును రిబ్బన్ కట్ చేసి,పచ్చజెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించి, బస్సుల కొనుగోలుకు మద్దతు ఇవ్వడం ద్వారా వారికి శాశ్వత ఉపాధి లభిస్తుందని అన్నారు.మహిళా సాధికారతకు ఈ పథకం ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని,సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ఇదే నిదర్శనమని కొనియాడారు.మహిళా సంఘాల ద్వారా బస్సులు నడపడం వల్ల అటు ఆర్టీసీలో బస్సుల కొరత తీరడంతో పాటు,ఇటు మహిళలకు నిరంతర ఆదాయం లభిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఆర్టీసీ అధికారులు,మహిళా సంఘాల ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.బస్సులను సాధించుకున్న మహిళా సంఘాల సభ్యులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళ సమాఖ్య ద్వారా బస్సుని ప్రభుత్వానికి అద్దె



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 09 నేటి శుభోదయ :ఇందిరమ్మ వారోత్సవాలను పురస్కరించుకొని నందిపేట్ మండల మహిళా సమాఖ్య ద్వారా బస్సుని కోనుగోలు చేసి ప్రభుత్వానికి అద్దెకు ఇవ్వడానికి మంగళవారం ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రారంబించడానికి నందిపేట్ గ్రామం నుండి మండల సమాఖ్య అధ్యక్షురాలు,నందిపేట్ గ్రామశీలోని 7 గ్రామ సంఘాలకి సంబందించిన అధ్యక్షులు,కార్యదర్శులు హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి వెళ్ళటం జరిగింది.ఇందులో నందిపేట్ గ్రామ సర్పంచ్ ఎర్రం లింగం,ఉప సర్పంచ్ వాసరి రామ్ చందర్,గ్రామ కార్యదర్శి మహేందర్,ఏపీఎం గంగాధర్,సీసీలు వెంకటేశ్వర్ రావు,విశాలాక్షి,కామాక్షి పాల్గొనడం జరిగింది.నందిపేట్ గ్రామంలోని 7 గ్రామ సంఘాలకి సంబందించిన అద్యక్షులు,కార్యదర్శులు ఉన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## 2014లో తెలంగాణ విశ్వవిద్యాలయంలో నియామకం కాబడిన అధ్యాపకులందరికీ పదోన్నతులు కల్పించాలి

**బిబి తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలక విజయకుమార్ జూన్ 09 నేటి శుభోదయ :తెలంగాణ విశ్వవిద్యాలయంలో 2014లోపు నియామకం పొందిన అధ్యాపకులకు రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ తుది తీర్పులకు లోబడి పదోన్నతులు కల్పించాలని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావుకి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరికి తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ నిరసన నోటీసు ఇచ్చి డిమాండ్ చేసింది.పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం కాని పక్షంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఈనెల 16వ తేది నుండి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేసినారు.12సంవత్సరాల నుండి అధ్యాపకులందరు తీవ్రమైన మానసిక ఒత్తిడితో ఉన్నారని ఇప్పటికైనా అధికారులు కాలయాపన చేయకుండా పదోన్నతులు పూర్తిచేయాలని యూనివర్సిటీలో జరిగినతెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ ఏకగ్రీవంగా తీర్మానించింది.

## ప్రపంచ మెదడు కణితి దినోత్సవంసందర్భంగా అవగాహన కార్యక్రమం



రాజేంద్రనగర్,జూన్ 9(నేటి శుభోదయ):ప్రపంచ మెదడు కణితి దినోత్సవం సందర్భంగా, హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్ నిపుణులు మెదడు కణితుల ప్రారంభ హెచ్చరిక లక్షణాలను గుర్తించడం సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలను వెల్లడిస్తూ...మెదడు కణితులు ఏ వయస్సు వారినైనా ప్రభావితం చేయగలవు. ఇవి తరచుగా నిరంతర తలనొప్పులు, మూర్ఛలు, కారణం తెలియని బలహీనత, చూపు సమస్యలు, సమతుల్యత కోల్పోవడం, జ్ఞాపకశక్తి లోపాలు లేదా వ్యక్తిత్వ మార్పుల వంటి లక్షణాలతో కనిపించవచ్చు. ముందస్తు నిర్ధారణ తక్షణ చికిత్స వల్ల చికిత్స ఫలితాలు మెరుగుపడి, జీవన నాణ్యతను కాపాడుకోవచ్చు.ఆంకాలజీ రంగంలో జరిగిన విశేష పురోగతులు మెదడు కణితుల చికిత్స విధానాన్ని పూర్తిగా మార్చాయి. ప్రస్తుతం రోగులకు వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా శస్త్రచికిత్స, ఖచ్చితమైన రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. తాజా ఆవిష్కరణలలో ఒకటైన ఎమ్మార్-లినాక్ టెక్నాలజీ, అధిక నాణ్యత గల ఎంఆర్ఐ ఇమేజింగ్ను రేడియేషన్ చికిత్సతో కలిపి, వైద్యులకు కణితిని రియల్ టైమ్ లో గమనించే అవకాశం కల్పిస్తుంది. దీని ద్వారా చుట్టుపక్కల ఉన్న ఆరోగ్యకరమైన మెదడు కణజాలాన్ని రక్షిస్తూ అత్యంత ఖచ్చితత్వంతో చికిత్స అందించవచ్చు. డా. ఎం. సునీత, సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ & క్లినికల్ డైరెక్టర్ మాట్లాడుతూ...మెదడు కణితులకు ప్రతి రోగి పరిస్థితికి అనుగుణంగా ప్రత్యేక చికిత్సా వ్యూహాలు అవసరం. ఇమేజింగ్ రేడియేషన్ టెక్నాలజీలో వచ్చిన పురోగతుల వల్ల ఇప్పుడు కణితులను మరింత ఖచ్చితత్వంతో లక్ష్యంగా చేసుకొని, మెదడులోని కీలక భాగాలకు నష్టం తగ్గించే అవకాశం ఉంది.లక్షణాలపై అవగాహన సమయానికి వైద్య సలహా తీసుకోవడం ఉత్తమ ఫలితాల కోసం ఎంతో అవసరం అని తెలిపారు.ఈ ప్రపంచ మెదడు కణితి దినోత్సవం సందర్భంగా, యశోద హాస్పిటల్స్ యాజమాన్యం ప్రజలకు హెచ్చరిక లక్షణాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించింది. లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సహాయం పొందాలని, అలాగే మెదడు కణితుల చికిత్సలో వచ్చిన అధునాత పురోగతులపై విశ్వాసం ఉంచాలని విజ్ఞప్తి చేసింది.లక్షణాలను తెలుసుకోండి. ముందుగానే వైద్య సహాయం పొందాలని తెలిపింది.యశోద గ్రూప్ గత మూడు దశాబ్దాలుగా నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోంది. హైదరాబాద్ లోని సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్పేట్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో నాలుగు స్వతంత్ర ఆసుపత్రులు, మొత్తం 4000 పడకల సామర్థ్యంతో సేవలందిస్తున్నాయి.నాణ్యత, సేవా ఉత్తమత సానుభూతికి ప్రాధాన్యం ఇస్తూ ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలను అందుబాటు ధరల్లో అందిస్తోంది.

## పర్యావరణ పరిరక్షణలో స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం

**: పెద్దపల్లి అటవీ శాఖ రేంజ్ అధికారి సతీష్ కుమార్**

**గ్రామీణ ప్రజలకు విలువ ఆధారిత అటవీ ఉత్పత్తులపై అవగాహన**



మంథని/పెద్దపల్లి, జూన్-09, నేటి శుభోదయ:ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, అటవీ ఉత్పత్తుల వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు పెద్దపల్లి అటవీ శాఖ రేంజ్ అధికారి సతీష్ కుమార్ తెలిపారు.కార్యక్రమాల్లో భాగంగా అంతర్గాం మండలం కుందనపల్లి, మంథని మండలం ఖాన్సాయిపేట్ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు.అంతర్గాం మండలం, కుందన్పల్లి గ్రామం: అర్బన్ ఫారెస్ట్ పార్కులో స్థానిక గ్రామస్తులకు పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీడు గడ్డి,తేనె, జిగురు, ఇప్ప పూలు వంటి అటవీ ఉత్పత్తుల ద్వారా విలువ ఆధారిత కార్యకలాపాలు, మరియు అర్బన్ ఫారెస్ట్ పార్కు ప్రాంగణంలో వర్మీ కంపోస్ట్ తయారీ పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్తో పాటు అటవీ శాఖ సిబ్బంది మరియు 62 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.మంథని అటవీ రేంజ్ అధికారి వినయ్ నాయక్ ఖాన్సాయిపేట్ గ్రామస్తులకు కూడా అటవీ ఉత్పత్తుల సేకరణ, వర్మీ కంపోస్ట్ తయారీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఖాన్సాపేట్ సర్పంచ్, ఉప సర్పంచ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, 38 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అడవులపై ఆధారపడి జీవించే గ్రామస్తులు అటవీ ఉత్పత్తులను సేకరించేటప్పుడు పర్యావరణానికి హాని కలగకుండా, శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. అడవుల సంరక్షణతో పాటు, వర్మీ కంపోస్ట్ వంటి సేంద్రీయ ఎరువుల తయారీ ద్వారా అదనపు ఆదాయం పొందే మార్గాలను అన్వేషించాలని గ్రామస్తులను ప్రోత్సహించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొమురయ్య, తిరుపతి, నర్సయ్య, రవి, శ్రీకాంత్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి

**సీఎం సహకారంతో ఎమ్మెల్యే శంకరన్న ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి**

**ఇళ్లు లేని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం**

**కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 09:నిరు పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిందని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని ఆయన చెప్పారు.ఇందిరమ్మ రాజ్యం తెచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు.ప్రజాపాలనలో ప్రతిఒక్కరికీ న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.షాద్ నగర్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి సహకారం ఎమ్మెల్యే శంకరన్న ఆధ్వర్యంలో వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నారని ఆయన వెల్లడించారు.గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన కూడా పోలేదని ఆయన విమర్శించారు. అర్హులైన అందరికీ ఎమ్మెల్యే శంకరన్న సారథ్యంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్ చెప్పారు.

## మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ రేపు కొందుర్గు మండలంలో విస్తృత పర్యటన లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు సందర్శన

**హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవాలు**

**ప్రెస్‌మీట్‌లో పాల్గొననున్న ఎంపీ**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 09 :మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ బుధవారం (జూన్ 10) కొందుర్గ్ మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ మేరకు ఆమె పర్యటన షెడ్యూల్ విడుదలైంది. ఉదయం 10 గంటలకు జమానిపేట్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కార్యక్రమంలో పాల్గొననున్న ఎంపీ, అనంతరం ఉత్తరాశిపల్లిలో పార్టీ చేరిక కార్యక్రమానికి హాజరవుతారు. తర్వాత రేగడి చిలుకమర్రి, చిన్న ఉమ్మెంత్యాల, కొందుర్గ్, గుర్రంపల్లి గ్రామాల్లో హైమాస్ట్ లైట్లను ప్రారంభించనున్నారు. కొందుర్గ్‌లో స్థానిక నాయకులతో సమావేశమై ప్రెస్‌మీట్ నిర్వహించనున్నారు.మధ్యాహ్నం జిల్లేడ్‌లో భోజన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని పరిశీలించనున్నారు.సాయంత్రం 5 గంటలకు రవిర్యాల వంతెనను సందర్శించి పరిశీలన చేపట్టనున్నట్లు షెడ్యూల్‌లో పేర్కొన్నారు..

## తెలంగాణకు ఆశాజ్యోతి భారతీయ జనతా పార్టీ

**రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు.సిద్ధాంతమే బీజేపీ బలం.. కార్యకర్తల శిక్షణ శిబిరంలో పాల్గొన్న యాదాద్రి-భువనగిరి జిల్లా ఇన్‌చార్జ్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైంది.భువనగిరి జిల్లా కార్యకర్తల శిక్షణ వర్గాన్ని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 09 :యాదగిరిగుట్టలో యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ కార్యకర్తల శిక్షణ శిబిరాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు భారతీయ జనతా పార్టీ ఆశాజ్యోతిగా మారిందన్నారు. సిద్ధాంత పరమైన కార్యకర్తలను తీర్చిదిద్దుతూ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీయేనని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణ శిబిరంలో 11 ప్రధాన అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, కార్య విస్తరణ, ప్రజా సమస్యలపై పోరాటం, సామాజిక మాధ్యమాల వినియోగం, ప్రజలతో అనుసంధానం వంటి అంశాలపై శిక్షణ అందజేస్తున్నట్లు వివరించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాల పాలనలో దేశం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠ పెరిగిన తీరును రామచందర్ రావు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌పై విమర్శలు చేయడం తప్ప రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషి ఏమిటో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. మూసీ నది ప్రక్షాళన పేరుతో అవినీతికి తావిచ్చి ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్--కాంగ్రెస్ ములాఖత్ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, రెండు పార్టీలు ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి - భువనగిరి జిల్లా ఇన్‌చార్జ్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, అశోక్ కళ్యాణ్ నాయక్, గూడూరు నారాయణ రెడ్డి, రమేష్ యాదిరెడ్డి, చందర్ తదితర నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మోర్చా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## కతార్‌లో హోమ్‌కేర్ నర్సుల ఉద్యోగాల భర్తీకి 9, 10 తేదీల్లో భారీ డ్రైవ్

**జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్**



మంథని/పెద్దపల్లి, జూన్ - 09, నేటి శుభోదయ:తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ( టామ్ కామ్ ) ఆధ్వర్యంలో కతార్‌లో హోమ్‌కేర్ నర్సుల ఉద్యోగాల భర్తీకి ఈ నెల 9, 10 తేదీలలో భారీ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కతార్‌లోని ప్రతిష్ఠాత్మక ఆసుపత్రిలో హోమ్‌కేర్ నర్సుల నియామకం కోసం ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, బి.ఎస్సీ లేదా జి.ఎన్.ఎమ్ నర్సింగ్ పూర్తి చేసి, కనీసం రెండు సంవత్సరాల నర్సింగ్ అనుభవం ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 21 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలని, ఎంపికైన వారు రోజుకు 12 గంటలు, వారానికి 6 రోజులు విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ఎంపికైన వారికి నెలకు 5,000 ఖతార్ రియాల్స్ (సుమారు ?1,14,000) వేతనంతో పాటు ఉచిత నివాసం, వైద్యం, రవాణా, వీసా, విమాన ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. 2025 అక్టోబర్ 12న హైదరాబాద్‌లో నమోదు చేసుకున్న నర్సుల కు ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు, ?ఆసక్తి గల అభ్యర్థులు 9440052081 / 9440051763 / 9440052592 / 9440049645 నంబర్లలో సంప్రదించాలని, తమ సి.వి. లను [illegible] కు పంపవలసిందిగా జిల్లా ఉపాధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో 58 వ డివిజన్ కు చెందిన 12 ఏళ్ల బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై తీవ్రంగా స్పందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు. ఇటువంటి సంఘటనలు వైశాచిక చర్య అని ఖమ్మం నగరంలో జరగడం బాధాకరమని ఆయన అన్నారు. బాధిత బాలిక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని తెలిపారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేసే అదుకోవాలని, ఇంకా ఎవరైనా చేయాలంటే భయం కలిగేలా శిక్ష పడాలని బి ఆర్ ఎస్ కు చెందిన రౌడీ షీటర్ చేసిన ఈ ఘాతుకాన్ని దృష్టిలో పెట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.12 ఏళ్ల పాపకు న్యాయం జరగాలని బాధిత కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. ఈ ఘటనపై సొమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమల వేణు, నాంపల్లి శంకరయ్య, కుంచెపు ఆశయ్య, నరసింహారావు, పాలడుగు నాగేశ్వరావు, దొంగ కాలనీ బేబీ, ఎస్ కె కరిముల్లా, కొరివి కన్నా మరియు కూచిపూడి శ్రీనివాసరావు, 58 వ డివిజన్ నాయకులు తీవ్రంగా ఖండించారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలి




చింతూరు, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణ చేపడతానని ప్రజలను మోసం చేసి ఈనాడు ధరాల మీద భారాలు వేస్తుందని పెరిగిన పెట్రోల్, డీజిల్,గ్యాస్,ధరల తక్షణమే తగ్గించాలని కోరుతూ చింతూరులో సిపిఎం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 ఏళ్ల కాలంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ధరల నియంత్రణ చేపడతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఈనాడు ప్రజలపై భారాలు మోపుతున్నారని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం టాక్స్ ల రూపంలో ప్రజలపై భారాలు మోపి ప్రజలను దోచుకుంటున్నాయని ఈ దోపిడీలు రాష్ట్రంలోని కూటమి పార్టీలైన తెలుగుదేశం జనసేన లు కూడా బిజెపి మద్దతు తెలియజేసి ప్రజలపై భారాలు మోపుతున్నాయని అన్నారు. ఈ పార్టీలకి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పొడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, కూర భీమయ్య, పల్లపు పెద్ద రాములు, తేపల్లి లక్ష్మయ్య మడకమ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు భారీ డంప్ స్వాధీనం

**ఒడిస్సా రాష్ట్రం.మల్కాన్‌గిరి జిల్లాలో మావోయిస్టులపై భద్రతా బలగాలకు భారీ విజయం**



చింతూరు, నేటి శుభోదయ ::: ఒడిశా రాష్ట్రం, మల్కాన్‌గిరి జిల్లాలో మావోయిస్టులకు వ్యతిరేకంగా మంగళవారం నిర్వహించిన సంయుక్త కూంబింగ్ ఆపరేషన్‌లో భద్రతా బలగాలు కీలక విజయాన్ని సాధించాయి. ఈ సందర్భంగా భారీ మొత్తంలో మావోయిస్టుల సామగ్రి, ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో తుపాకులు, పేలుడు పదార్థాలు, అలాగే మావోయిస్టుల నిత్యం ఉపయోగించే పలు వస్తువులు ఉన్నాయి.ఈ విషయాన్ని మల్కాన్‌గిరి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వినోద్ పాటిల్ వెల్లడించారు.పోలీసుల సమాచారం ప్రకారం, జిల్లాలోని కిరిమిటి, కటువాపదర్ అటవీ ప్రాంతాల్లో బీఎస్ఎఫ్, డీవీఎఫ్ జవాన్లు సంయుక్తంగా నిర్వహించిన కూంబింగ్, గాలింపు చర్యల సమయంలో ఈ విజయం లభించింది. ఆపరేషన్ సందర్భంగా సుమారు 32 రకాల మావోయిస్టు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.స్వాధీనం చేసుకున్న వస్తువుల్లో తుపాకులు, పేలుడు పదార్థాలకు సంబంధించిన పరికరాలు,



రోజువారీ వినియోగ సామగ్రితో పాటు ఇతర మావోయిస్టు సామగ్రి కూడా ఉన్నట్లు వెల్లడించారు. ఈ స్వాధీనం వల్ల మావోయిస్టుల కార్యకలాపాలకు గట్టి దెబ్బ తగిలిందని పోలీసులు పేర్కొన్నారు.ఇకపై కూడా ఈ ప్రాంతంలో కూంబింగ్, సెర్చ్ ఆపరేషన్లు కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు.

## పంట అవశేషాలను కాల్చడం చట్టవిరుద్ధం, రైతులు అలాంటి చర్యలకు పాల్పడవద్దు

**: జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, అండ్ పంచాయతీ అధికారి రాంబాబు**

**పంట అవశేషాల దహనంతో నేల సారం, పర్యావరణం దెబ్బతింటాయి**

**– భారీ స్థాయిలో పంట అవశేషాలను కాల్చితే రూ.25 వేల జరిమానా తప్పదు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పంట అవశేషాలను కాల్చడం చట్ట విరుద్ధమని, రైతులు అలాంటి చర్యలకు పాల్పడవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.నేలకొండపల్లి మండలం తిరుమలాపురం గ్రామ పంచాయతీ పరిధిలో వరి కొయ్యలను (పంట అవశేషాలను) కాల్చినందుకు బి. క్రిష్ణ రావు అనే రైతుకు గ్రామ పంచాయతీ ద్వారా 5 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.పంట కోత అనంతరం వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి తదితర పంటల అవశేషాలను బహిరంగంగా కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు భూమిలోని సేంద్రియ పదార్థాలు, సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గిపోతుందని తెలిపారు. దీని ప్రభావం తదుపరి పంటల దిగుబడులపై ప్రతికూలంగా పడుతుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పంట అవశేషాల దహనం వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరిస్తున్నప్పటికీ కొంతమంది రైతులు ఇంకా ఈ చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా కంపోస్టు, వర్మీ కంపోస్టు తయారీకి వినియోగించుకోవాలని, అలాగే ఇంధనంగా ఉపయోగించే అవకాశాలు ఉన్నాయని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.27, పర్యావరణ, అటవీ, విజ్ఞాన సాంకేతిక శాఖ ఉత్తర్వుల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు, పంట అవశేషాలను కాల్చడాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ఈ ఉత్తర్వుల మేరకు సాధారణ స్థాయిలో పంట అవశేషాలను కాల్చిన ప్రతి ఘటనకు 5 వేల పర్యావరణ పరిహారం (జరిమానా) విధిస్తారని, భారీ స్థాయిలో వ్యర్థాలు లేదా పంట అవశేషాలను కాల్చినట్లయితే 25 వేల వరకు జరిమానా విధించే నిబంధన అమలులో ఉందని తెలిపారు. గ్రామ పంచాయతీలో ఇటువంటి ఘటనలపై పర్యావరణ పరిహారం విధించే అధికారం సంస్థలుగా ప్రభుత్వం గుర్తించిందని పేర్కొన్నారు.రైతులు పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులు అనుసరించాలని, లేని పక్షంలో చట్టప్రకారం జరిమానాలు విధించడంతో పాటు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ, భూసార సంరక్షణ, వ్యవసాయ ఉత్పాదకత కాపాడుకోవడం కోసం ప్రతి రైతు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు ఆ సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఫనాటెక్ ప్రీమియం సిమ్ రేసింగ్ హార్డ్‌వేర్ ను ప్రారంభిస్తున్న నటి చాంధిని భగవనాని

**విశాల్ పెరిఫెరల్స్ భాగస్వామ్యంతో భారత్ లోకి ఫనాటెక్**




సికింద్రాబాద్, జూన్ 9 (నేటి శుభోదయ): ప్రీమియం సిమ్ రేసింగ్ హార్డ్‌వేర్ లో గ్లోబల్ లీడర్ అయిన ఫనాటెక్ విశాల్ పెరిఫెరల్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా భారత మార్కెట్లోకి అడుగు పెట్టింది. మంగళవారం సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్డులోని విశాల్ కంప్యూటర్స్ లో నటి చాంధిని భగవనాని ఫనాటెక్ సిమ్ రేసింగ్ హార్డ్ వేర్ ను ఆవిష్కరించారు. భారత దేశంలో గేమింగ్ ప్రియులు, ఈ స్పోర్ట్స్ ప్లేయర్లు రేసింగ్ ప్రొఫెషనల్స్ కు అధిక పనితీరు గల సిమ్ రేసింగ్ ఉత్పత్తులు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా విశాల్ పెరిఫెరల్స్ ఎండీ వికాస్ పాసారియా మాట్లాడుతూ..... భారత్ లో ఇమ్మర్సివ్ గేమింగ్ కు పెరుగుతున్న డిమాండ్ కు ఫనాటెక్ ఉత్పత్తులు సరిపోతాయని తెలిపారు.

## నిందితున్ని కఠినంగా శిక్షించాలి



ఏన్కూరు, నేటి శుభోదయ::ఖమ్మం నగరంలో మైనర్ బాలికపై జరిగిన అమానవీయ ఘటన అత్యంత బాధాకరమని, ఈ సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని నియోజకవర్గ నాయకులు బాదావత్ బాలాజీ పేర్కొన్నారు.వ్యక్తి బాలికపై అఘాయిత్యం ప్రయత్నించి, అనంతరం భయం పై నుంచి తోసివేసినట్లు వెలుగులోకి రావడం అత్యంత దురదృష్టకరమని ఆయన అన్నారు. సమాజంలో మహిళలు, బాలికల భద్రతకు భంగం కలిగించే ఇటువంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. ఈ కేసులో పోలీసులు వేగంగా స్పందించి పోక్సోచట్టం కింద కేసు నమోదు చేయడం అభినందనీయమని అన్నారు. నిందితుడికి చట్టం ప్రకారం అత్యంత కఠిన శిక్ష విధించేలా వేగవంతమైన, నిష్పక్షపాత విచారణ జరగాలని డిమాండ్ చేశారు.బాధిత బాలికకు ఉత్తమమైన వైద్య చికిత్సతో పాటు అవసరమైన మానసిక సహాయం అందించాలని, ఆమె కుటుంబానికి ప్రభుత్వం సంబంధిత అధికారులు అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు.బాధితురాలికి పూర్తి న్యాయం జరిగే వరకు సంబంధిత శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిందితుడిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ నాయకులు బాదావత్ బాలాజీ ప్రభుత్వాన్ని , అధికారులను కోరారు.

## ఇన్ స్ట్రక్టర్ కు 167, ఆయా లకు 79 దరఖాస్తులు



నేటి శుభోదయ :నేలకొండపల్లి:పూర్వ ప్రాథమిక పాఠశాల లో పని చేసేందుకు ఇన్స్ట్రక్టర్స్ కు మరియు ఆయా పోస్టుల భర్తీ కి దరఖాస్తులు స్వీకరణ పూర్తి చేసినట్లు నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పేర్కొన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. మండలం లోని ఆరు పాఠశాల కు, దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఇన్స్ట్రక్టర్స్ కు 167, ఆయా పోస్టులకు 79। దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తులను పరిశీలించిన తరువాత బుధవారం త్రీమేన్ కమిటి తహశీల్దార్, ఎంపీడీఓ, యంఈవో లు అర్హత కలిగిన వారి జాబితా ను జిల్లా అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. రాయగూడెం లో టీచర్స్ కు -19. ఆయా లకు 12, చెరువుమాధారం లో టీచర్ కు 28. ఆయా కు 11. పైనంపల్లి టీచర్లు కు '22. ఆయా కు 10. సింగారెడ్డిపాలెం టీచర్ కు 64. ఆయా కు 27,బైరవునిపల్లి లో టీచర్ కు15, ఆయా కు 5, నాచేపల్లి లో టీచర్ కు 19, ఆయా 14 మంది దరఖాస్తులు చేసినట్లు తెలిపారు.

## గోదావరి జలాలతో పాలేరు పునీతమవుతుంది

**రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం. పక్క రాష్ట్రాల వారు తెలంగాణలో పంటలు అమ్ముకుంటున్నారు. డీసీసీబీ బ్రాంచి ని ప్రారంభించిన మంత్రులు శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు.**



నేటి శుభోదయ :నేలకొండపల్లి:సాగర్, భక్తరామదాసు, గోదావరి జలాలతో పాలేరు నియోజకవర్గం పునీతమవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలం లోని చెరువుమాధారం డీసీసీబీ బ్రాంచిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు కలిసి ప్రారంభించారు. । సందర్భంగా ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలోనే పాలేరు నియోజకవర్గం కు ఉన్న నీటి వనరులు ఏక్కడా లేవన్నారు. ఏడాదిలోనే పాలేరు కు గోదావరి జలాలు వస్తాయన్నారు. రైతులను బాధపెట్టిన - వారు నేడు సీఎం రేవంత్రెడ్డిని విమర్శిస్తున్నారని అన్నారు. రైతులకు రూ.20 వేల కోట రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. పక్కా రాష్ట్రాలలో మొక్కజొన్న లు కొనటం లేదని మన రాష్ట్రంలో అమ్ముకుంటున్నారని అన్నారు. పని చేసిన ప్రభుత్వం ను ఆశ్వీరదిస్తే ప్రజలు బతుకులు బాగుంటాయన్నారు. రైతులు బీఆర్ఎస్, బీజెపీ పార్టీలను నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సభలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు...ఒకప్పుడు సహకార సంఘాలు అంటే రైతులకు మాత్రమే పరిమితంగా ఉండేదన్నారు. ఇప్పుడు అవి వ్యాపార కేంద్రాలు గా మారాయన్నారు. జాతీయ బ్యాంకు ను



మరిపించే విధంగా సహాకార బ్యాంకులుగా పని చేస్తాయన్నారు. కోపరేటివ్ సెక్టార్ కు ప్రతీ ఒక్కరూ సహకరించటం వలనే వాటి పరిస్థితి బాగుందన్నారు. రైతులు, స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకరావటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సీపీ సునీల్త్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, దీరావత్ బాలాజీ, ధీరావత్ అశోక రాణి, రాధా కృష్ణమూర్తి ,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలి

**: ఎం పి వద్ధిరాజు రవిచంద్ర**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం రాపర్తినగర్ లో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు,అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రంలు తీవ్రంగా ఖండించారు.బాలికను లైంగిక వేధింపులకు గురి చేసి భవనంపై నుంచి తోసేసి చంపడానికి కుట్రపన్నిన రాక్షసుడిపై చట్ట ప్రకారం ఫోక్సో కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పోలీస్ అధికారులను వారు కోరారు. బాధితురానికి మెరుగైన వైద్య సాయమందించి ప్రాణాలు కాపాడాలని,కుటుంబానికి 25లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.ఇటువంటి అమానుష, అమానవీయ ఘటనలు భవిష్యత్తులో చోటుచేసుకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా రవిచంద్ర, గాంధీ, సీతారాములు, వీరభద్రంలు సూచించారు.

## చేపల మందు పంపిణీలో బజరంగ్ సేన



హైదరాబాద్, జూన్ 09: హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బతిని గౌడ్ కుటుంబం నిర్వహించిన వార్షిక చేపల మందు పంపిణీ కార్యక్రమంలో బజరంగ్ సేన తెలంగాణ ప్రతినిధులు పాల్గొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ రావు, నగర అధ్యక్షుడు మనోజ్ మొగల్గిద్ది పాల్గొని దేశవ్యాప్తంగా వచ్చిన రోగులకు స్వయంగా సాంప్రదాయ చేపల మందును అందించారు. ఆతిథ్యానికి మరియు ఆప్యాయతకు చిహ్నంగా, ఈ కార్యక్రమానికి హాజరైన రోగులందరికీ టొమాటో బాత్ పంపిణీ చేశారు. ఈ గొప్ప సంప్రదాయాన్ని సజీవంగా ఉంచుతున్నందుకు నాయకులు బతిని గౌడ్ కుటుంబాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో ఉన్న రోగులు, భక్తులతో ఆత్మీయంగా ముచ్చటించారు. మన సమాజాలకు సేవ చేస్తూ, వాటిని బలోపేతం చేసే సాంప్రదాయ పద్ధతులను పరిరక్షించాల్సిన ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా రామేశ్వర్ మిశ్రా, కొండారెడ్డి, శ్రీనివాస్ హాజరై కార్యక్రమానికి తమ మద్దతును అందించారు.ఈ విశిష్టమైన వార్షిక కార్యక్రమంపై కొనసాగుతున్న నమ్మకానికి, విశ్వాసానికి నిదర్శనంగా పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# దళిత క్రైస్తవులకు ఏస్సీ హోదా కల్పించేవరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శనంలో పోరాడుతాం

**: ఎం పి వద్ధిరాజు రవిచంద్ర**

**- ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి కొప్పుల, పార్టీ నాయకులు ప్రవీణ్ కుమార్,రాజీవ్ సాగర్ తదితర ప్రముఖులతో కలిసి ఢిల్లీలో జాతీయ విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ బాలకృష్ణన్ తో సమావేశం**




హైదరాబాద్, నేటి శుభోదయ ::: దళిత క్రైస్తవులకు ఏస్సీ హోదా కల్పించేవరకు తమ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మార్గనిర్దేశనంలో పోరాడుతామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.ఇందుకోసం కాలం చెల్లిన 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించాల్సిన అవసరం ఉందన్నారు.దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ క్యాస్ట్ (ఏస్సీ) హోదా కల్పించాల్సిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఐపీఎస్ అధికారి,పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, తెలంగాణ ఫుడ్స్ మాజీ ఛైర్మన్ మేడె రాజీవ్ సాగర్ తదితర ప్రముఖులతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధి బృందం ఢిల్లీ జనపథ్ వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ లోని జాతీయ విచారణ కమిషన్ కార్యాలయంలో మంగళవారం ఛైర్మన్ జస్టిస్ కే.జీ.బాలకృష్ణన్ తో సమావేశమయ్యారు.అనంతరం తెలంగాణ భవన్ లో రవిచంద్ర,ఈశ్వర్, ప్రవీణ్ కుమార్,రాజీవ్ సాగర్ తదితర ప్రముఖులు విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,ఎప్పుడో 75 ఏళ్ల కిందట 1950లో వచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వులను నేడు సవరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.దళిత క్రైస్తవులను బీసీ-సీ కేటగిరిగా పేర్కొనడం సరైనది కాదని, సమంజసంగా లేదని, అన్యాయంగా ఉందని,దీనికి సవరణ చేయాల్సిందిగా బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశానుసారం జస్టిస్ బాలకృష్ణన్ ను కలిసి వివరించామన్నారు.దళిత క్రైస్తవులను బీసీ-సీ కేటగిరిగా కాకుండా ఏస్సీలుగా గుర్తించాలంటూ కేసీఆర్ నాయకత్వాన అసెంబ్లీలో చర్చించి, ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం గురించి బాలకృష్ణన్ కు వివరించామని ఎంపీ రవిచంద్ర తెలిపారు.తమ ప్రతినిధి బృందం చెప్పిన అంశాలను కమిషన్ ఛైర్మన్ సావధానంగా విన్నారన్నారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి, అభ్యున్నతికి విశేష కృషి జరిగిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ దళితులైన ఇద్దరు నాయకులను ఉప ముఖ్యమంత్రులను చేశారని,"దళితబంధు"కు రూపకల్పన చేసి 10లక్షల చొప్పున ఉచిత సాయమందించారన్నారు. మహిళలకు, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ తెలంగాణ తొట్ట తొలి సమావేశాల్లోనే తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం లేదని,16మంది కాంగ్రెస్, బీజేపీ లోకసభ సభ్యులు తెలంగాణ ప్రయోజనాలను గాలికొదిలేశారని ఆయన విమర్శించారు.జర్మనీ నియంత హిట్లర్ తో పోల్చుకున్న రేవంత్ రెడ్డి క్రిస్టియన్ అయిపోయినట్లా?, మసీదు,చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేసే తాను బీసీని కాకుండా పోతాన?అని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.దళిత క్రైస్తవులకు ఏస్సీ హోదా కల్పించాలనే బీఆర్ఎస్ చేస్తున్న డిమాండ్ న్యాయమైనది,ధర్మమైనదని,ఇది ఒక తెలంగాణకు సంబంధించినది మాత్రమే కాదని,యావత్ దేశానికి చెందిన అంశమని ఆయన పేర్కొన్నారు.కేసీఆర్ నాయకత్వాన అహింసా మార్గంలో 14 ఏళ్లు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని,అదే స్ఫూర్తితో పార్లమెంట్ లోపల,బయట దళిత క్రైస్తవుల పక్షాన నిలబడి ఎస్సీ హోదా కల్పించేవరకు మొక్కవోని దీక్షతో బీఆర్ఎస్ ఉద్యమిస్తుందని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.




# మైనర్ బాలికపై లైంగిక దాడికేసును నీరుగార్చేందుకు అధికార పార్టీ నేతల యత్నాలు

**ఒత్తిళ్లకు తలొగ్గని టూటౌన్ సీఐ**
**ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం వెనుక అసలు కారణాలు**
**- ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం వెనుక ఉన్న మతలబు ఏమిటి**
**నిందితుడికి మద్దతుగా అధికార పార్టీ నేతలు, ఎందుకంత ప్రేమ**
**- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గని టూటౌన్ సీఐ నిజాయితీ**
**అధైర్యపడకండి, నేనున్నా బాధిత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా**
**- భగ్గుమంటున్న మహిళా సంఘాలు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: సభ్య సమాజం తలదించుకునేలా ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్‌లో దారుణం చోటుచేసుకుంది. ఒక 12 ఏళ్ల మైనర్ బాలికపై ఓ కామాంధుడు లైంగిక దాడికి యత్నించి,ఆ విషయం బయటకు వస్తుందనే భయంతో ఆమెను అపార్ట్‌మెంట్ నాలుగో అంతస్తు పైనుంచి కిందకు తోసేశాడు. దీంతో పేద బాలిక వెన్నెముక, పక్కటెముకలు విరిగి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. అయితే ఈ హృదయ విదారక ఘటనలో నిందితుడిని కాపాడేందుకు రాజకీయ నాయకులు రంగంలోకి దిగడం అనేక అనుమానాలకు,విమర్శలకు తావిస్తోంది.

**- ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం వెనుక అసలు కారణాలు**

జూన్ ఆరవ తేదీన ఈ ఘోరం జరిగినా, ఆలస్యంగా బయటకు రావడానికి ప్రధాన కారణం ఏమిటనేది అంతుపట్టని విషయం. నిందితుడు ఆర్థికంగా, రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తి కావడం, బాధితురాలి తల్లిదండ్రులు కూలినాలి చేసుకుని బ్రతికే నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక రాజకీయ నాయకులు విషయాన్ని గోప్యంగా ఉంచేందుకు శతవిధాలా ప్రయత్నించారు. పాప ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో తల్లిదండ్రులు ముందుగా వైద్యంపైనే దృష్టి పెట్టారు.ఇదే అదనుగా తీసుకున్న కొందరు వ్యక్తులు కేసు నమోదు కాకుండా అడ్డుకునే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వినిపస్తున్నాయి .

- ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం వెనుక ఉన్న మతలబు ఏమిటి

సాధారణంగా పైనుంచి పడిపోయిన ఘటనలు గానీ ఉద్దేశ్య పూర్వకంగా దాడి జరిగినప్పుడు గానీ ( మెడికో , లీగల్ కేసులు, ఎం ఎల్ సి) వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి. కానీ అలా చేస్తే ప్రభుత్వ వైద్యులు వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తారు, తద్వారా కేసు పక్కాగా నమోదు అవుతుంది. దీన్ని నివారించడానికే, అత్యవసర వైద్యం పేరుతో పక్కా ప్రణాళికతో బాలికను ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు స్పష్టమవుతోంది. మెడికల్ రిపోర్టులను తారుమారు చేయడానికి లేదా డాక్టర్లను మేనేజ్ చేసి 'ప్రమాదవశాత్తు పడిపోయింది' అని క్రియేట్ చేయడానికి ఈ ఎత్తుగడ వేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.అంతే కాకుండా "రూ. 20 లక్షలు ఇప్పిస్తాం, సైలెంట్ గా కేసు ఉపసంహరించుకోండి అంటూ కొందరు వ్యక్తులు బాధితురాలి తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

**- నిందితుడికి మద్దతుగా అధికార పార్టీ నేతలు -- ఎందుకంత ప్రేమ**

నిందితుడు గత ప్రభుత్వంలో ఉన్న బిఆర్ ఎస్ పార్టీకి చెందినవాడైనప్పటికీ, ప్రస్తుత అధికార పార్టీ నేతలు అతనికి అండగా నిలవడం వెనుక రియల్ ఎస్టేట్ వ్యాపార సంబంధాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రాజకీయ నాయకుల మధ్య పైకి పార్టీల రంగులు ఉన్నా, చీకటి వ్యాపారాల్లో వారికి ఒకరికొకరు సహకరించుకునే ఒప్పందాలు ఉంటాయని స్థానికులు విమర్శిస్తున్నారు. డబ్బు,పలుకుబడి ముందు పార్టీ సిద్ధాంతాలు పక్కకు పోయాయని ఈ ఘటన నిరూపిస్తోంది.ఈ దారుణాన్ని కప్పిపుచ్చేందుకు అధికార పార్టీకి చెందిన ముగ్గురు మాజీ కార్పొరేటర్లు ఏకంగా పోలీసులతోనే బేరసారాలకు దిగడం విశేషం,అంతేకాకుండా జూన్ 8వ తేదీ సాయంత్రం 6:00 గంటల నుంచి 8:00 గంటల వరకు నేరుగాటూ టౌన్ పోలీస్ స్టేషన్‌లోనే బైఠాయించి, నిందితుడిపై కేసు నమోదు చేయొద్దంటూ పోలీసులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.

**- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గని టూటౌన్ సీఐ నిజాయితీ**

అధికార పార్టీ మాజీ కార్పొరేటర్ పోలీస్ స్టేషన్‌లో కూర్చుని రాజకీయంగా ఎంత ఒత్తిడి చేసినా, బెదిరింపులకు గురిచేసినా ఖమ్మం టూ టౌన్ సీఐ ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. చట్టం ముందు అంతా సమానులే అని నిరూపిస్తూ, రాజకీయ ఒత్తిళ్లను పక్కనపెట్టి నిందితుడిపై కఠినమైన పోక్సో, హత్యాయత్నం తదితర నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.దీంతో సీఐ చూపించిన నిజాయితీ పట్ల స్థానిక ప్రజల్లో నుండి హర్షతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

**- అధైర్యపడకండి.. నేనున్నా బాధిత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా**

ఖమ్మం రాపర్తినగర్లో మైనర్ బాలికపై జరిగిన అమానుష ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర స్పందించారు.ముక్కు పచ్చలారని చిన్నారిపైఘతుకానికి పాల్పడిన మానవ మృగాన్ని చట్టపరంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.బాధిత బాలిక తల్లిదండ్రులు తన నియోజకవర్గానికి చెందిన వారు కావడంతో బాలిక తండ్రితో ఆయన ఫోన్లో మాట్లాడారు."ముందు పాప ప్రాణాలు మనకు ముఖ్యం,అధైర్యపడకండి.. నేనున్నా" అని ధైర్యం చెప్పారు. బాలికకు మెరుగైన వైద్యం అందించడం కోసం తక్షణమే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు.పాప వైద్య ఖర్చులన్నింటినీ తానే భరిస్తానని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

**- భగ్గుమంటున్న మహిళా సంఘాలు**

మైనర్ బాలికపై హత్యాచారానికి పాల్పడి, సాక్ష్యాలు లేకుండా చేయడానికి పైనుంచి కిందకు తోసేసిన ఒక మానవ మృగాన్ని కాపాడేందుకు ప్రయత్నించిన అధికార పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్ తీరుపై మహిళా సంఘాలు, పౌర హక్కుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.నిందితుడిని కఠినంగా శిక్షించాలని, కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు బదిలీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అలాగే, నిందితుడికి సహకరించి, బాధితులను ప్రలోభపెట్టాలని చూసిన మాజీ కార్పొరేటర్‌పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.

# క్యారమ్స్ పోటీల్లో సత్తాచాటిన కందుల శ్రీకృష్ణ

ఖమ్మం జిల్లా,జూన్09 నేటి శుభోదయ:క్యారమ్స్ కోచింగ్ సెంటర్ అసోసియేషన్ అధినేత కూచిపూడి శ్రీనివాస్ మొదటి వార్షికోత్సవ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా,ఉమ్మడి నల్గొండ జిల్లా క్యారమ్ నిర్వహించారు.అందులో భాగంగా పురుషుల సింగిల్,పురుషుల డబుల్స్,సీనియర్ సిటిజన్స్ డబుల్స్ వంటి మూడు రకాలు జరుపగా అందులో పురుషుల సింగిల్స్ లో ఫస్ట్ ప్రైజ్ బీజేపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కందుల శ్రీకృష్ణ ప్రథమ బహుమతి పొందారు.అదే విధంగా పై పురుషుల డబుల్స్ ఈవెంట్లో ప్రథమ బహుమతి కందుల శ్రీకృష్ణ,సంజయ్ గెలుపొందారు.ఈ సందర్భంగా కందుల శ్రీకృష్ణ మాట్లాడుతూ..క్యారమ్ అనేది మైండ్ గేమ్ స్కిల్ గేమ్ దీనిలో ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువ కనుక యువత తమ ప్రతిభ చూపించాలని,అన్నీ విధాలుగా అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు.



# గౌస్ పై హత్యాయత్నం, ఫోక్స్ కేసులు నమోదు : రమణమూర్తి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈనెల 6 న ఖమ్మం నగరంలో ఒక మైనర్ బాధితురాలి పై అత్యాచార యత్నం చేసి బిల్డింగ్ పై నుండి కిందకు తోసాడు అని, నిన్న రాత్రి బాధితిరాలు తండ్రి ఖమ్మం టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు ఇవ్వగా హత్యయత్నం, పొక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించి బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసి, వైద్య పరీక్షలు చేయించడం జరిగింది. ప్రస్తుతం సేకరించిన ఆధారాల ప్రకారంగా ఈ కేసులోని నిందుతుడు ఎం డి గౌస్, (57) సం.లు, కార్ డ్రైవర్, నివాసం:రాపర్తి నగర్, జి ప్రైడ్ అపార్ట్ మెంట్, ఖమ్మం అను అతన్ని కేసు నమోదు అయిన 24 గంటల లోపు అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం కోర్ట్ నందు హాజరు పర్చనైనది. ప్రస్తుతం కేసు విచారణ లో ఉన్నందున, మిగిలిన వివరాలు పూర్తి దర్యాప్తు అనంతరం తెలియపర్చగలము. ఈ సంఘటన పై పోలీస్ వారు కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కేసు లో బాధితురాలు అయిన బాలిక యొక్క ఫోటో లను గాని, పేరు వివరాలను గాని బహిర్గత పర్చుతూ సోషల్ మీడియా లో ప్రచారం చేస్తే, ఫోక్సో యాక్ట్ ,బిఎన్ఎస్ యాక్ట్ ప్రకారంగా కేసులు నమోదు చేస్తాం అని ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి హెచ్చరించారు.

